
ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ-1.
బాంబే-హైదరాబాద్-విజయవాడ-2
సంగారెడ్డి - వరంగల్
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు
ఆఫీసు ఫర్నీచర్ మరియు
ఆధునిక సంపన్నమైన అమరికలతో
తయారుచేసి అమ్మబడును.
నేడే సంప్రదించండి
పోన్ నం. 1441
2002

ఆంధ్రపత్రిక

301496

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంవత్సరం 50 సంచిక 100



శుక్రవారం 12-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రష్యాతో పెరుగుతున్న తగాదా; చైనాప్రజలలో తీవ్రమనస్తాపం

మాస్కో సహాయం లేకపోతే దేశాభివృద్ధి దెబ్బతింటుందనిఆందోళన

ఆధునిక ఆయుధాలు లభ్యంకావని సేనానుల విమర్శ: సైన్యంలో కలవరం

హాంకాంగ్, జూలై 11 :

సోవియెట్ యూనియన్‌తో చైనా కమ్యూనిస్టుల వివాదం చైనీయుల మనస్థయిర్యాన్ని బాగా క్రుంగదీస్తున్నట్లు చైనానుంచి ఇటీవల వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

చైనా కమ్యూనిస్టులు ఇంటా బయటా కొనసాగిస్తున్న ప్రచారంలో మేకపోతు గాంభీర్యం ద్యోతక మవుతున్నా చైనా ప్రజల ఆలోచన మాత్రం వేరు విధంగా ఉంది. సోవియట్ ఆర్థిక సాంకేతిక సహాయం నిలిచి పోవటం మూలంగా, అగ్రరాజ్యం కావటానికి చైనా కొనసాగిస్తున్న కృషి బాగా మందగించి పోతుందని చైనా ప్రజలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నట్లు, ఈ వార్తలు వెల్లడించాయి.

జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచటానికి చైనా ఎంతో కాలంగా పెట్టుకొని ఉన్న ఆశలు, ఈ తగాదావల్ల అడియాసలై పోయినట్లేనని చాలా మంది భావిస్తున్నారు.

పరిశ్రమలు, వ్యవసాయాన్ని గురించిన విషయాలపై చైనా అధికారులు చేస్తున్న ప్రసంగాలు గమనిస్తే, ఆయా అభివృద్ధి సాధనకు నిర్ణయించిన గడువు తేదీలను ఇంకో 20 సంవత్సరాలు ముందుకు నెట్టినట్లు కనిపిస్తుంది.

చైనా సాధించదలచిన పూర్తి పారిశ్రామికీకరణకు ప్రజలు ఇంత దీర్ఘకాలం ఉత్సాహంతో వేచి ఉండటం అసంభవమని ఇక్కడి వర్గాలవారు సూచిస్తున్నారు.

సైన్యంలో ఆందోళన

ఇక సైన్యంయొక్క పరిస్థితి గూడా ఇందుకు భిన్నంగా ఏమీలేదు. చైనా సైన్యంలో తీవ్ర ఆందోళనలేదేనన సూచనలు గోచరిస్తున్నాయి. రష్యాతో తగాదా పెట్టుకోవటం వల్ల ప్రజావిమోచన సైన్యాని కిక ఆధునిక ఆయుధాలు లభించే మార్గం కుంటుపడిపోయిందని అధికారులు భయపడుతున్నారు. చైనా స్వయంగా ఏ అస్త్రాలూ ఉత్పత్తి చేయదు. సంప్రదాయ సిద్ధమైన ఆయుధాలకు కావలసిన విడిభాగాల సప్లయికి పరిశోధనకు చైనా రష్యామీదనే పూర్తిగా ఆధారపడి ఉన్నది. రష్యాతో ఏర్పడిన ఈ వివాదం మరింత విస్తృతం కావటంతో, అణ్వస్త్ర రాజ్యం కావాలనుకున్న చైనా ఆశలు గూడా, అంతరించి పోయాయి.

ఈ విషయాలను గురించి సైన్యంలో చెలరేగిన ఆందోళనను, ఇటీవల పెకింగ్‌లో జరిగిన ఒక రాజకీయ మహాసభలో, గట్టిగా వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశం, ప్రభుత్వ విధానాలను బహిరంగంగా విమర్శించినట్లు గూడా వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితి, సైన్యంలో ఏరి పేతులకు గూడా దారితీయవచ్చునని భావిస్తున్నారు.

5 గంటలసేపు చర్చ

మాస్కో, జూలై 10 : రష్యా, చైనాలు తమ సిద్ధాంత విభేదాలను గురించి నేడు దాదాపు అయిదు గంటలసేపు చర్చలు జరిపాయి.

లెనిన్ కొండలమీదగల "అతిథి గృహానికి" ఈ ప్రతినిధివర్గాలు రెండూ దాదాపు ఒకే సమయానికి— 10 గంటలకు సమావేశమయినట్లు అధికారిక సమాచారం తెలుపుతున్నది.

ఈ చర్చలు మూడున్నర గంటలసేపు జరిగిన తరువాత భోజనాలకోసం కొంతసేపు వాయిదాపడి, మధ్యాహ్నం తిరిగి ప్రారంభమైనాయి.

చైనా ప్రతినిధులు నిన్నంతా చాలాసేపు పెకింగ్‌లో సంప్రదింపటంతోనే కాలం వెళ్ళబుచ్చారు. ఉభయ పక్షాల సంబంధాలను దెబ్బగొట్టటానికి చైనీయులు యత్నిస్తున్నట్లు సోవియట్ యూనియన్ దుయ్యబట్టటాన్ని బట్టి, చైనీయులు తమకు కొంత వ్యవధి కావాలని కోరినట్లు తెలుస్తున్నది.

"పెకింగ్ కాలింగ్" (పెకింగ్ పిలుపు) కార్యక్రమాన్ని మాస్కో రేడియో తిరిగి నిలిపివేసింది. క్రిందటి శనివారం తరువాత ఈ కార్యక్రమం ఇట్లా నిలిపివేయ బడటం ఇది మూడవసారి.

క్రిందటి మాసం ఇక్కడ జరిగిన ప్రపంచ మహిళా మహాసభను బహిష్కరించటానికి చైనా స్త్రీలు యత్నించినట్లు విమర్శిస్తూ, సోవియట్ పార్టీ వార్తాపత్రిక 'ప్రావదా'ను దీర్ఘవ్యాసం ఒకటి మళ్లీ ప్రకటించింది.

ఈ సభ విషయంలో రష్యన్లపై గూడా ఇదే విధమైన ఆరోపణలు చేస్తూ, పెకింగ్ రేడియో, వార్తాపత్రికలు ఒకేవిధంగా దాడి సాగిస్తున్నాయి.

భారత్‌కు మిత్రదేశాల సహాయం

న్యూయార్కు, జూలై 10 : భారతదేశ తృతీయప్రణాళిక మూడవసంవత్సరానికి మరికొంతమేరకు సహాయం ఇవ్వడం విషయం పరిశీలించేందుకు భారత సహాయబృందం వాషింగ్టన్‌లో జూలై 18,19, తేదీలలో సమావేశమవుతుంది.

గతవారం పారిస్ సమావేశంలో ఈ మిత్రదేశాలు 91½ కోట్ల డాలర్లు ఇవ్వ నిశ్చయించాయి. కాని భారతదేశం 125 కోట్లు అర్థించింది. ఇతరదేశాలు తమవంతు పెంచితే, తాను కూడా పెంచుతానని అమెరికా సూచించింది.

ఇప్పుడు జరుగనున్న సమావేశంలో భారత్ అడిగిన పూర్తి మొత్తం ఇవ్వడానికి నిర్ణయం జరుగగలదని భారతీయవర్గాలు ఆశిస్తున్నాయి. ఒకవేళ పూర్తిగా ఇవ్వలేకపోయినా కనీసం నిరుడు వచ్చినంతయినా ఇస్తారని భావిస్తున్నారు.

మాస్కో మంతనాలు:

అవసరమైతే పెకింగ్‌తో రష్యాపూర్తి తెగతెంపులు

మావ్‌ను వంచడానికి కృశ్చేవ్ కృతనిశ్చయత: చర్చల్లో సంకటస్థితి

లండన్, జూలై 11 :

మాస్కో లో చైనా రష్యాలమధ్య మంతనాలు పతాకస్థాయి లో పడ్డాయి. ఇప్పుడు ఇందులో ఎవరో ఒకరు తల ఒంచడమో, లేక, మంతనాలను భగ్నం చేయడమో తప్పనివేరేగత్యంతరం లేని పరిస్థితి ఏర్పడినట్లు మాస్కోనుంచి ఇక్కడకు వస్తున్న వార్తలనుబట్టి తెలియవస్తున్నది.

ఇంతవరకు ఈఉభయ దేశాల మధ్యను మంతనాలు ఎంతమాత్రం ముందుకు జరగడం లేదు. మధ్య మధ్య వాయిదాలు, లేచిపోవడాలతో ఇవి "అర్థాకును"గా సాగుతున్నాయి.

ఈ మంతనాలు ఇట్లా కావడానికి కారణం లక్ష్యన్‌లేనని చైనావారు నిందిస్తున్నారు. శాంతంగా ఈ మంతనాలు జరిగే పరిస్థితిని రష్యా కల్పించాలని సంగనాచి ప్రకటనలు చేస్తున్నారు. మాస్కో—పెకింగ్‌లు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఉండటం చూస్తే చైనా—రష్యాల మధ్య సంబంధాలు విచ్ఛిత్తి పొందగల పరిస్థితి ఏర్పడుతున్నట్లు గూడా పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ మావ్ సే టుంగ్‌కు "ఒక్క గుణపాఠం నేర్పడానికి చైనాతో సంబంధాలు తెగతెంపులు చేసుకోడానికి శ్రీ కృశ్చేవ్ సిద్ధంగా ఉన్నారు" అని తూర్పు ఐరోపా రాజకీయ వేత్తలు అంటున్నట్లు కొన్ని వార్తలు వస్తున్నాయి.

అట్టి తెగతెంపులు చేసుకున్నప్పుడే చైనాలో శ్రీ మావ్ స్థితి దెబ్బతిని, పీడీ వాదుల బలం తగ్గి, విచక్షణావాదులకు బలం చేకూరగలదని గూడా తూర్పు ఐరోపా రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

ఈమధ్య తూర్పు బెర్లిన్ లో జరిగిన ఐరోపా కమ్యూనిస్టు నాయకుల సమావేశంలో శ్రీ కృశ్చేవ్ "చైనాతో తెగ తెంపులను గూర్చి సూచించినట్లు పేర్కొనబడుతున్నది.

"సహజీవన సిద్ధాంతాన్ని చైనా నాయకులు గుర్తించకపోతే, అంత పనీ జరుగుతుంది. చైనా వారి తల ఒంచేందుకు చేయవలసిందంతా చెయ్యాలి" అని గూడా ఆయన అన్నారట.

"అందుకు తగిన సాధన సంపత్తి మాకు ఉంది. ఉపాయాలు గూడా ఉన్నాయి' అని శ్రీ కృశ్చేవ్, పోలండు నాయకుడు శ్రీ గోముల్కాతో హంగరీ నాయకుడు శ్రీ కాదార్‌తో చెకోస్లావేకియా నాయకుడు శ్రీ నోవోట్నీతో బల్గేరియా నాయకుడు శ్రీ నిట్కోవ్‌తో తూర్పు జర్మనీ నాయకుడు శ్రీ ఉల్‌బ్రిచ్‌తో అన్నారట.

చైనాను వంచడానికి అస్త్రము, సైనికము, రాజకీయము అయిన అన్ని మార్గాలను ఉపాయాలను అవలంబిస్తామని గూడా ఆయన వారికి తెలియ జెప్పినట్లు పేర్కొనబడుతున్నది.

భారత్ సరిహద్దున 8 డివిజన్‌ల చైనా సేన

డివిజన్‌కు 15 వేలమంది సైనికులు: నేపాల్ సరిహద్దులలో ఆరు కొత్త రోడ్లు

న్యూఢిల్లీ, జూలై 11 :

డివిజన్‌కు 15 వేలమంది సైనికులు చొప్పున 14 డివిజన్‌ల బ్రహ్మాండమైన సైన్యాన్ని చైనా టిబెట్‌లో నిల్పివున్నదని, అందులో 8 డివిజన్‌ల సైన్యం చైనా భారత సరిహద్దులలో మోహరింపబడివున్నదని తెలియవస్తున్నది.

అయితేఇంతసైన్యాన్నిచైనా భారతదేశంపీద ఇంకోదండయాత్రకుసన్నద్ధంచేసుకున్నదని అభిజ్ఞులు భావించడంలేదు.కాని, భారతదేశంసామర్థ్యాన్ని పట్టి చూడడానికి చిల్లర దండయాత్రలు—కొట్టి పారిపోయే పద్ధతి—సాగించగల ప్రమాదం లేకపోలేదని అంటున్నారు.

ఈ సైన్యంఅంతా ఆటోమాటిక్ ఆయుధాలతో సజ్జితం చేయబడింది. సప్లయి మార్గాలు గూడా సుస్థిరంగా ఉన్నాయి. తమ కార్యక్రమాలకు ఖంపా విప్లవకారులవల్ల ప్రమాదం రాకుండా చైనా వారి విప్లవాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేసినట్లు గూడా వార్తలు వస్తున్నాయి.

తిరిగి వీరుతలఎత్తితే శిక్షించేందుకు 6 డివిజన్‌ల సేనను చైనా—నేపాల్ సరిహద్దుల్లో పెకింగ్ నిలి ఉంచినట్లు తెలుస్తున్నది. అంతేగాక, దలైలామా యొక్క ఈ ఖంపా అనుయాయులు తిరిగి చెలరేగితే, సైన్యాన్ని వారిపీదకు ఉరికించేందుకు వీలుగా చైనా నేపాల్ సరిహద్దునఆరు కొత్త రోడ్లను గూడా చైనా నిర్మించింది.

బెంగాల్ ల సరిహద్దులు

సర్వేఉద్యోగుల సమాలోచనలు

ఢాక్కా, జూలై 10 : తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దులను గుర్తించడం విషయమై ఉభయరాష్ట్రాల సర్వే ఉద్యోగులు 5 రోజులపాటు మంతనాలు జరిపారు. పర్వత ప్రాంతాల, బెరుబారి ప్రాంతాలలో సరిహద్దుల గుర్తింపుపై ముఖ్యంగా ఈ చర్చలు జరిగాయి.

ఇందుకు సంబంధించిన విషయాలను తేల్చేందుకు కలకత్తాలో విస్తృత సమావేశం జరుపుకోడానికి వీరు ఈ సందర్భంలో నిశ్చయించుకున్నారు. అంతేగాక ఈ 5రోజుల మంతనాలలో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు జరిగినట్లు, ఇంకా కొన్ని వివరాలపై మాత్రమే మంతనాలు సాగవలసి వున్నట్లు అభిజ్ఞులు తెలియజేస్తున్నారు

జి. డి. బిర్లాతల్లి మృతి

కలకత్తా, జూలై 11 : ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లాతల్లి రాణి జోగేశ్వరిబిర్లా నేటిఉదయం మరణించారు. ఆమె వయస్సు 101 సంవత్సరాలు. ఇవ్వాళనే ఆమె పుట్టినరోజు.

రోం, జూలై 10 : సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ జెనీవానుంచి నేడిక్కడకు వచ్చారు. నాలుగురోజు లుంటారు. ఇటలీ అధ్యక్షునితోను, నాయకులతోను సంభాషించారు. రేపు పోప్‌ను కలుసుకుంటారు. మిలన్‌నుంచి న్యూయార్కుకు శనివారంనాడు విమానంలో వెడతారు.



బ్రిటిష్ గయానా రాజకీయాలు

శాండిస్ ఆగమనం: చెడ్డిజగన్‌తో చర్చలు: తిరిగి దేశంలో అల్లర్లు

జార్జిటౌన్, జులై 11 : బ్రిటిష్ వలసలు, కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ శాండీస్ నిన్న ఇచ్చటికి వచ్చారు. రాగానే ప్రధాని శ్రీ చెడ్డీజగన్‌తో మంతనాలు జరిపారు ఈ మంతనాలు 65 నిమిషాలపాటు జరిగాయి.

శ్రీ శాండీస్ ఇతర రాజకీయనాయకులతో గూడా మంతనాలు జరుపుతారు.

శ్రీ శాండీస్ రక్షణకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ముందు ట్రినిడాడ్‌లో దిగి, అక్కడనుంచి విమానంలో ఆయన ఇచ్చటకు వచ్చారు. విమానాశ్రయంలో ప్రజలు ఆయనకు ఘనమైన స్వాగతం ఇచ్చారు. కొంతమంది మాత్రం వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

బ్రిటిష్ గయానాకు తన ఈ రాక ఇదే ప్రథమమని, ఇప్పటికన్నా మంచి పరిస్థితులలో రాలేకపోయినందుకు విచారిస్తున్నానని శ్రీ శాండీస్ అన్నారు.

గయానా సమస్యల పరిష్కారానికి తాను ఎట్టి పథకాన్ని వెంటబెట్టుకు రాలేదని, ఇప్పుడు జరుగుతున్న మంతనాలు పూర్తి అయిన తర్వాత ఏమైనా చెప్పగల్గుతానని చెప్పారు.

స్థానిక కాలమానం— చేరుకున్నాయి.

ఈ చర్చలు మూడున్నర గంటలసేపు జరిగిన తరువాత భోజనాలకోసం కొంతసేపు వాయిదాపడి, మధ్యాహ్నం తిరిగి ప్రారంభమైనాయి.

చైనా ప్రతినిధులు నిన్నంతా చాలాసేపు పెకింగ్‌లో సంప్రదింపటంతోనే కాలం వెళ్ళబుచ్చారు. ఉభయ పక్షాల సంబంధాలను దెబ్బగొట్టటానికి చైనీయులు యత్నిస్తున్నట్లు సోవియట్ యూనియన్ దుయ్యబట్టటాన్ని బట్టి, చైనీయులు తమకు కొంత వ్యవధి కావాలని కోరినట్లు తెలుస్తున్నది.

"పెకింగ్ కాలింగ్" (పెకింగ్ పిలుపు) కార్యక్రమాన్ని మాస్కో రేడియో తిరిగి నిలిపివేసింది. క్రిందటి శనివారం తరువాత ఈ కార్యక్రమం ఇట్లా నిలిపివేయ బడటం ఇది మూడవసారి.

క్రిందటి మాసం ఇక్కడ జరిగిన ప్రపంచ మహిళా మహాసభను బహిష్కరించటానికి చైనా స్త్రీలు యత్నించినట్లు విమర్శిస్తూ, సోవియట్ పార్టీ వార్తాపత్రిక 'ప్రావదా'ను దీర్ఘవ్యాసం ఒకటి మళ్లీ ప్రకటించింది.

ఈ సభ విషయంలో రష్యన్లపై గూడా ఇదే విధమైన ఆరోపణలు చేస్తూ, పెకింగ్ రేడియో, వార్తాపత్రికలు ఒకేవిధంగా దాడి సాగిస్తున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చింది మనకేమని అనుకోకండి సర్వశక్తులా దానిని రక్షించుకోండి

ప్రభుత్వంలో ఉన్నతస్థాయిలో అవినీతి

స్పెషల్ పోలీసు విభాగం నిఘా: కేసుల విచారణకు ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జులై 11 :

"ఉన్నతస్థాయి" అవినీతిమీద, పెద్దఉద్యోగస్థులలో అవినీతిమీద గట్టి నిఘాను ఏర్పాటుచేసే ఉద్దేశంతో స్పెషల్ పోలీసువ్యవస్థవారు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. వీరు ఆరకం అవినీతినిగురించిన సమాచారాన్ని ప్రోగుచేస్తారు.

స్పెషల్ పోలీసు వ్యవస్థనుండే ఈ బృందాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

ఈలోగా వివిధ మంత్రిత్వ శాఖలలోను, విభాగాలలోను ఎంత అవినీతి ఉన్నదీ, అది ఏవిధంగా సాగుతున్నదీ తెల్పుతూ స్పెషల్ పోలీసు వ్యవస్థవారు నివేదికలు తయారు చేస్తున్నారు.

ఇప్పుడు పరిశీలన జరిపిన, జరుపుతున్న శాఖలు, విభాగాలు ఇవి : (1) ఎగుమతి దిగుమతుల విభాగం చీఫ్ కంట్రోలరు కార్యాలయం, వాణిజ్యశాఖ, (2) సెక్స్టయిల్ కమిషనర్ కార్యాలయం, వాణిజ్య పరిశ్రమల శాఖ, (3) సి. హెచ్.ఎస్. వైద్యశాలలు, ఆరోగ్యశాఖ, (4) చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్, రీజియనల్ సెటిల్‌మెంటు కమిషనర్ల కార్యాలయాలు, పర్యాటకశాఖకి,(5) ఆర్థిక రక్షణ సంయోజనశాఖ తాలూకు అభివృద్ధి విభాగం, (6) భారత గనుల వ్యవస్థ, గనులు ఇంధనం శాఖ (7) నరఘరాలు, డిస్టిలర్స్ విభాగం, ఆర్థిక రక్షణ సంయోజన శాఖ,

స్పెషల్ పోలీసు వ్యవస్థవారు పెట్టే కేసుల విచారణకుగాను ఒక్క పశ్చిమ బెంగాల్‌లో మినహా తక్కిన అన్ని రాష్ట్రాలలో ప్రత్యేక న్యాయ మూర్తులు, ప్రత్యేక మేజిస్ట్రేట్లు నియమించబడినారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలు

సమీక్షకు పరిశీలకుని నియామకంపై విమర్శ

హైదరాబాద్, జులై 11 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించడానికి నియమించబడిన ఎన్నికాధికారి శ్రీ తులసీదాస్ జాదవ్ కార్యక్రమాన్ని సమీక్షించడానికి ఒక పరిశీలకుడు రావడముగాని జిల్లా ఎన్నికోద్యోగులను మారుస్తారనే వాడముగాని కేవలము ప్రచారంకోసము చెపుతున్నవని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గ నాయకులొకరు ఇవాళ చెప్పారు.

జిల్లా ఎన్నికోద్యోగులు మార్చనున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు చేసిన ప్రకటనకు ఎన్నికోద్యోగి అధిష్టానవర్గానికి అసమ్మతివిగూడా తెలిపినట్లు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంనుంచి చిన్న చిన్న విషయాలలో గూడా తమకు తగిన సహకారము అభించనట్లు ఎన్నికోద్యోగి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి, అధిష్టానవర్గానికి తెలియజేసినట్లు తెలుస్తోంది.

చైనాలో యుద్ధఖైదీలకు తీవ్రమైన "బుద్ధి శుద్ధి"

దాదాపు 300 మంది మనస్సులు మారినట్లు అధికారులకు ఫిర్యాదు

న్యూఢిల్లీ, జులై 11 :

భారత యుద్ధఖైదీలలో దాదాపు 300 మంది చైనావారితో కలసి పనిచేసినట్లు ఈమధ్యే దేశానికి తిరిగివచ్చిన యుద్ధఖైదీలు కొందరు తెలియజేస్తున్నారు.

ఆ "10% " విడుదల అయివచ్చిన ఖైదీలను అధికారులు ప్రశ్నించి, ప్రస్తుతానికి వారి ఇండ్లకు పంపించారు.

వారు తిరిగి ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత చైనాలో వారికి జరిగిన బుద్ధిశుద్ధిని క్షాళితంచేసి, పునర్విద్య గరపి వారిని బాగు చేయడానికి ప్రయత్నాలు జరుగగలవని తెలుస్తున్నది.

ఈ "10 " ఖైదీలు గూడా చైనావారి శిక్షలకు, చిత్రహింసలకు భయపడి, వారికి అనుకూలంగా మాటాడని, ఇందులో కొందరు నిర్బంధ శిబిరాలకు వచ్చిన చైనా అధికారుల మెడలో పూలమాలలుగూడా వేశారు పేర్కొనబడుతున్నది. అంతేగాక, వీరు చైనావారి గొప్పతనాన్ని గూర్చి సమాచార ఖైదీలకు ఉపన్యాసాలు గూడా ఇచ్చారట.

ఇప్పుడు ఇచ్చే "పునర్విద్య" తర్వాత గూడా బాగుపడని వారిని సైన్యంలోంచి తొలగింపగలరని అనుకుంటున్నారు.

నిర్బంధ శిబిరాలకు వచ్చిన చైనా అధికారులు

భారత్‌కు ఉచితంగా బ్రిటిష్ సైనిక సహాయం

విడిబుణాల పద్ధతికి స్వస్తి: ఆర్థికవ్యవస్థ దెబ్బతినకుండా ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 11 :

కొత్త సైనికసహాయంతోసహా సర్వ ఆయుధసహాయాన్ని భారతదేశానికి ఉచితంగా ఇవ్వడానికి బ్రిటన్ నిశ్చయించుకున్నట్లు ఇక్కడకు వస్తున్న విశ్వసనీయమైన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ఈమధ్య ఈ ఆయుధ సహాయాన్ని గురించి కొన్ని వార్తలు వచ్చాయి. బ్రిటన్ ఈ ఆయుధాలకు, సరికరాలకు అయ్యే బాకీని తీర్చుకోడంకోసం భారతుకు 'విడి బుణాలు' ఇస్తుందని, ఈ వార్తలు తెలియ జేశాయి. కాని, బ్రిటిష్ అధికారులు ఈ సూచనలను ఇప్పుడు పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తున్నది. ఆయుధాల రూపంలోను, ఇంకా ఇతర రక్షణ సరికరాల రూపంలోను బ్రిటన్, భారత దేశానికి ఇచ్చే సహాయం భారత దేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు బాధకరంగాగాని, భారంగాగాని ఉండరాదని ఈఅధికారులు అనుకున్నారని,అందువల్ల ఉచిత సహాయ సమర్పణకు సంబంధించిన నిర్ణయానికి వచ్చారని తెలుస్తున్నది.

నాస్సౌ ఒప్పందం ప్రకారం బ్రిటన్ ఇచ్చిన సైనిక సహాయంగూడా ఉచితంగానే జరిగింది.

అమెరికా, రష్యాలు చేస్తున్న, చేయగల సహాయానికి భారతదేశం రూపాయలలో చెల్లించినా, మొత్తంమీద డబ్బు అంటూ చెల్లించవలసివుంది.

ఇప్పుడు అమెరికా తన వంతు సైనిక సహాయాన్ని ఎట్లా సమకూరుస్తుంది, ఇంకా నిర్ణయమైనట్లు కన్పించడ లేదులయితే అందులో ఏ కొద్ది భాగం సహాయానికో తప్ప, తక్కిన సహాయం అంతాను రూపాయలు ఇచ్చి తీర్మానం చేసుకోగల వీలు ఉంటుందనే అభిజ్ఞులు భావిస్తున్నారు.

శ్రీ యు. యన్. ఢేబర్

హైదరాబాద్, జులై 11 : అఖిలభారత ఖాదీమండలి అధ్యక్షులు శ్రీ యు. యన్. ఢేబర్ ఇవాళ హైదరాబాద్ వచ్చారు. ఇవాళ గాంధీభవన్‌లో సర్వోదయ, ఖాదీ కార్యకర్తలను, స్వర్ణకారులను కలుసుకున్నారు. రేపు మధ్యాహ్నం 2½ గంటలకు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. రేపు రాత్రి బయలుదేరి శ్రీశైలం వెడతారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశం

హైదరాబాద్, జులై 11 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి జూలై 24 వ తేదీ సాయంత్రము 4 గంటలకు సమావేశమవుతుంది.

శ్రీ కె. కామరాజు

మద్రాస్, జులై 11 : మద్రాస్‌ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజు ఇవాళ హైదరాబాద్‌నుంచి తిరిగివచ్చారు.

మాస్కో, జులై 11 : క్రెమ్లిన్ వైట్ హౌస్‌ల మధ్య నహరి తంతి సౌకర్యం సెప్టెంబరు 1 నుంచి ఏర్పడుతుందని నేడు ప్రకటించారు.



క్షేత్రయ్య త్రిశతి జన్మదినోత్సవాలు

హైదరాబాద్, జులై 11: శ్రీ క్షేత్రయ్య త్రిశతి జన్మదినోత్సవాలు హైదరాబాద్‌లో ఈ నెల 16, 17 తేదీలలోను, మద్రాసులో 11 న ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన జరుగుతాయని, అకాడమీ కార్యదర్శి శ్రీ కుసుమ సూర్యచంద్రరావు విలేకరులకు తెలిపారు.

శ్రీ క్షేత్రయ్య త్రిశతి జన్మదినోత్సవాలు ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో ఆగస్టు 11 నుంచి 17 వరకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన జరుగుతాయి. 11 న మునుగోడు లో ప్రారంభమవుతాయి. 12 న విజయవాడ, 13 ఏలూరు, 14 చిత్తూరు, 15 కాకినాడ, 16, 17 హైదరాబాద్‌లోను జరుగుతాయి. మువ్వ, హైదరాబాద్ వుత్సవాలు అకాడమీ ప్రత్యక్ష ఆధ్వర్యాన జరుగుతాయి. మిగతా చోట్ల వుత్సవాలు చేసే సంస్థలకు నామమాత్రపు సహాయం చేస్తున్నాము. మొత్తము ఈ వుత్సవాలకు రు 5 వేలు మంజూరు చేయబడినవి. ఈ వుత్సవాలలో క్షేత్రయ్య జీవితము, వారికృతుల పైన పండితులచే ప్రసంగాలు, కళాకారులచే పదాభినయ ప్రదర్శనం జరుగుతుంది.

అదీగాక ఈ నవంబరులో మొదటి తేదీ నుంచి పదిరోజులపాటు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, రవీంద్ర భారతి సంస్థల ఆధ్వర్యాన అఖిలభారత నృత్యపరిషత్ జరపడానికి నిశ్చయమైంది. ఈ వుత్సవాల సందర్భములో జంటనగర పౌరులు అఖిలభారత దేశములోని సాంప్రదాయసిద్ధమైన, గ్రామీణ నృత్యాలను ప్రవీణులైనవారి ప్రదర్శనాలను చూసే భాగ్యము కలుగుతుంది. ఈ వుత్సవాలు మంచి హంగుతో బ్రహ్మాండమైన ఎత్తులో జరపాలని తీర్మానించబడింది.

'ఈ సంవత్సరమే డిసెంబరులో రాఘవ వర్ధంతి జరపడానికి అకాడమి తీర్మానించినది. విధంగా నిర్వహించేది వివరాలు ఇంకా ఖరారుగా లేదు.

పూర్వము అకాడమీ శ్రీ త్రీనివాస చక్రవర్తి సంపాదకత్వాన వెలువడుతున్న 'నాట్యకళ' పత్రికకు ఆర్థికసహాయం చేసేవారు. ఇప్పుడు అకాడమి హైదరాబాద్‌నుండి స్వంత పత్రిక ప్రతిమాసము ప్రచురించ తీర్మానించినది. అందుకు యత్నాలు జరుగుతున్నాయి.

విజయవంతమైన 10 వ వారం

సెలెక్ట్ (మద్రాసు) లో

మ॥2-45; సా॥6-15; రా॥9-45 గం.

వీనారాయ్

ప్రదీప్‌కుమార్

నటించిన

తాజ్ మహల్

(ఈస్ట్‌మన్ కలర్‌లో)

ఆదివారం ఉ॥ 10 గంటలకు

"అభిమానం" (తెలుగు)

రాష్ట్రవార్తలు

బస్సురవాణా జాతీయం

శ్రీ శైలం దేవస్థానానికి రు 10 వేలు నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10: శ్రీశైలం దేవస్థానమువారు గుంతకల్లునుంచి, కర్నూలు నుంచి శ్రీశైలానికి నడుపుతున్న బస్సులను ఆపివేయవలసివచ్చినందున జులై 1 తేదీనుంచి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానానికి ఇప్పటికి పదివేలరూపాయలు వచ్చే ఆదాయం సాయింది. శ్రీశైలం దేవస్థానము బస్సులను రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు స్వాధీనము చేసుకోకుండా దేవుని బస్సులను అల్లాగే వుంచడానికి యత్నము చేస్తుందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన పరిషత్‌లో లోగడ ప్రకటించి వున్నారు.

ప్రస్తుతానికి శ్రీశైలం దేవస్థానము వారు ఈ బస్సులను కడవకు పడవుకోవడానికి వుత్తర్వు చేయబడింది, త్వరలోనే దేవుని బస్సులు జాతీయం చేయకుండా చూస్తామనే హామీని అమలుచేసే ఏర్పాట్లు చేస్తామని రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీశైలంనుంచి దేవస్థానము కొత్తగా నడిపే బస్సు శ్రీశైలం. మార్కాపురం కంభం, పోరు మామిళ్ల, బ్రహ్మంగారి మఠం, మైదుకూరు మీదుగా కడపకు చేరుతుంది. గుంటూరు, ఒంగోలు, మహానంది క్షేత్రాలకు శ్రీశైల దేవస్థానము నడుపుతున్న బస్సులు యథాప్రకారం నడుస్తూనే వున్నాయి. శ్రీశైలం దేవస్థానము బస్సులను జాతీయం చేయకుండా చర్య తీసుకోవాలని అనేకమంది ప్రజలు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి ప్రభృతులు ప్రభుత్వానికి విన్నవించివున్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీనాగేష్ కుటుంబ సమేతముగా 5 వ తేదీన శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని దర్శించి దేవతామూర్తులను అర్చించారు. కళ్యాణ మంటపంపై జరిగిన వేదపండితుల గుళ్ల మరమ్మతు జరుగుతున్నదానిని వారు చూశారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, దేవస్థానం కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య వారికి స్వాగతమిచ్చి దేవాలయంలో జరుగుతున్న జీర్ణోద్ధరణ కృషిని వివరించారు. గవర్నరు దంపతులు శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని గూడా చూసి వాగాడ్జునసాగర్ మీదుగా 7 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వచ్చారు.

అఖిలభారత ఖాదీ బోర్డు అధ్యక్షులు శ్రీ థేబర్ ఆంధ్ర ఖాదీ బోర్డు బధ్యక్షులతో నవా 13 వ తేదీన శ్రీశైలం దర్శిస్తారు. శ్రీ థేబర్ అక్కడ యాత్రికుల నిమిత్తము కట్టిన కుటీరానికి ప్రారంభోత్సవము చేస్తారు.

సీమెంటు కొరత

శ్రీశైలంలో సిమెంటు లేక బసవరిమంచి దేవస్థానము నిర్మాణమువేసే కుటీరాల నిర్మాణము ఆగిపోయింది. ఎన్నిమారులు దేవస్థానమువారు పై అధికారులకు విజ్ఞప్తులు పంపుకున్నా వుత్తర్వులు వేశామంటారు గాని ఒక్కటన్ను సిమెంటు మాత్రము దేవస్థానానికి అందడము లేదు.

మహంకాళి పూజ

హైదరాబాదు, జులై 7: సికింద్రాబాదులో మహంకాళి పూజవందర్భంగా, ప్రజలు రాక పోకలకు అనరోధం కలగకుండా వుండేందుకై జులై 8 వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 7 గంటలవరకు దిగువ పేర్కొన్నవిధంగా రాకపోకల ఏర్పాట్లను అమలుపరుస్తారని హైద్రాబాదు పోలీసు కమిషనరు ప్రజల సమాచారార్థం ప్రకటిస్తున్నారు.

సికింద్రాబాదు రైలుస్టేషనుకు వంట్నేటు కేంద్రం (సాయింట్ మేరీస్ రోడ్డుల మధ్య రోడ్డుపై శకటాలను నేటిని నడవనివ్వరు. కనుక మరో మార్గంగుండా వెళ్లవలసిందిగా శకటాల యజమానులకు విజ్ఞప్తి. ఆర్.డి.సి. డబుల్ డెకర్ బస్సులు, ఆటోచేవాయి ఎదురు గావున్న క్లాక్‌టవర్ బంక్షమవద్ద నితిపోయి క్లాక్ టవర్‌గుండా హైద్రాబాదుకు తిరిగి వెడ్తాయి. ఆర్. టి. సి. సింగిల్ డెకర్‌బస్సులు వేరేమార్గంగుండా సికింద్రాబాదు రైలుస్టేషనుకు చేరుకుంటాయి.

భద్రాచలం ఎన్. జి. ఓల కోర్కెలు

భద్రాచలం, జులై 5: భద్రాచలం ఏజెన్సీ ఎన్. జి. ఓ. లు తమసంఘ అధ్యక్షులు శ్రీ సుబ్బారాయుడు అధ్యక్షతను సమావేశమై ఖమ్మం జిల్లాలో 1959 లో చేర్చి భద్రాచలం – నూగూరు తాలూకాల సిబ్బంది రిసీకరణను త్వరితంచేయాలని కోరారు. ఏజెన్సీ స్పెషల్ అలవెన్సును 1963 జూన్ తర్వాతకూడా ఇస్తించాలని కోరారు. ఈ రెండు తాలూకాలవారినుంచి ముల్కీ సర్టిఫికేట్లు కోగరాదన్నారు. ఉద్యోగ నియామకాలు, ప్రమోషనులనుగురించి కొన్ని తీర్మానాలు చేశారు. (స్వ. వి.)

గుంటూరుజిల్లా రైసు మిల్లర్ల సంఘం

తెనాలి, జులై 5: గుంటూరుజిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులుగా శ్రీ కుదరవిల్లి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ వల్లూరి సాంబశివరావు కార్యదర్శిగా శ్రీ తమ్మన వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ చావా బుల్లెయ్య, కోశాధికారిగా శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మరి 16 మంది ఎన్నికైనారు. (స్వ. వి.)

వాకాడు హరిజన ఉద్ధారక సంస్థలు

వైభవంగా రజతోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

గూడూరు, జులై 5; వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘ రజతోత్సవాలను పురస్కరించుకొని కోటపట్నం తాలూకా సమీపవారు వ్యవసాయ, పశుపటేరు ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి వీనిని సందర్శించారు.

సాయంకాలం హైస్కూలు సంస్కృతి హాలులో జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతను వ్యవసాయ ప్రతినిధులు, సమితి ప్రతినిధులు సభ జరిగింది. కోటసమితి అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ చిల్లకూరుపించురామచంద్రగోపాలరెడ్డి గార్లు సమావేశ ఉద్దేశాలు, సాంద్ర వ్యవసాయం గూర్చి ముచ్చటించారు. పరిషత్తు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వాకాడులో శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి అపార కృషితో నెలకొల్పబడిన సంస్థలను ఇల్లాలోని అన్ని ప్రాంతాలకు ఆదర్శప్రాయంగా చూపెట్టడానికి వారి రజతోత్సవం సందర్భంలో ఈ గ్రామంలో పరిషత్తు సమావేశాన్ని, పరిషత్తు హెడ్మాస్టర్ల జిల్లా సభను ఏర్పాటు చేశామన్నారు. గవర్నింగ్ బాడీ పెద్దలందరి దృష్టినేకాక, భారత నాయకుల దృష్టిని కూడా ఆకర్షించిన ఈ సంస్థలు ఇక్కడ నెలకొనడం అందరి అదృష్టమన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి ఈ సభలోనే ఈ ఫిర్కాలో సాంద్ర వ్యవసాయ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇలాంటి పథకాల ద్వారా రైతుల ఉద్ధరణ, అభివృద్ధి సాధనను సాధ్యంకాగల వన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి అవకాశమైన సౌకర్యాలు, సన్నయిలు చేయించగలమని వాగ్దానం చేశారు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి కృషిని గురించి ప్రస్తావిస్తూ ఇది దైవబలంతో కూడినదని, వారిది ఆదర్శ జీవితం అని ప్రశంసించారు. బి. డి. ఓ. శ్రీ యానాది వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సాంస్కృతి ఉత్సవాలు

రజతోత్సవాల చివరిరోజున సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి. సినీ దర్శకులు శ్రీ బి. ఎన్. రెడ్డి, సినీ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణకుమారి, శ్రీమతి సంధ్య ప్రభృతులకు సన్మానం జరిగింది. సమారు ఏభై వేలమంది పాల్గొన్న ఈ సభకు శ్రీ బి. ఎన్. రెడ్డి అధ్యక్షత వహించారు. వేదికపై శ్రీ చిత్తూరు వి. నాగయ్య, శ్రీ అక్కినేని, శ్రీ కృష్ణకుమారి, శ్రీమతి సంధ్యలతో పాటు వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి, శ్రీ ఈశ్వరరావు వేణుగోపాలరెడ్డి ప్రభృతులు ఆసీనులైనారు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డిగార్లు శ్రీ అక్కినేనికి చందనతాంబూలాలు సమర్పించారు. శ్రీ జనార్దనరెడ్డి స్వాగతప్రసంగం చదివారు. శ్రీ బాలకృష్ణారెడ్డి సూత్రధారులను సన్మానించి, రజతవత్సరాలలో రజత జయంతి స్మారకచిహ్నంగా నిర్మించిన ఆశోకస్తంభం నమూనాలో ముద్రికలుగల చందనమూర్తులను బహూకరించారు. తక్కిన సినీ కళాకారులందరికీ రజతపాత్రలు సమర్పించి భూషించారు. డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డిగారికి సమర్పించిన పాత్రను వారు వేలంవేసి సంస్థలనిధికి ఇచ్చివేయమని కోరారు. సన్మానానికి శ్రీ నాగేశ్వరరావు సమాధానమిస్తూ శ్రీ నేదురుమల్లివారి కృషిని, దీక్షను, సహనశక్తిని కీర్తించారు. అంతటా వర్షంవచ్చి సభ నామమాత్రంగా ముగిసింది. నాటకపోటీలలో, ప్రదర్శనపోటీలలో, ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులను శ్రీమతి కృష్ణకుమారి, శ్రీమతి సంధ్య అందజేశారు.

రక్షణనిధికి హిందూ టీచర్ల సంఘ విరాళం

ఆదోని, జులై 4: స్థానిక హిందూటీచర్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. అయ్యన్న, సంఘం చేసివున్న తీర్మానంమేరకు సంఘం తాలూకా చందా నిధులనుండి రు 101 లను జాతీయ రక్షణనిధికి నిరాళంగా గత సోమవారం జిల్లా విద్యాధికారికి అందజేశారు. (స్వ. వి.)

మొఖాసారాజపురంలో రోడ్ల నిర్మాణం

కత్తులకనిటం, జులై 9: కత్తులకనిటం పంచాయతీకిచెందిన మొఖాసా రాజపురంలో రోడ్ల నిర్మాణానికి ఇటీవల శ్రీ వి. సత్యనారాయణ ప్రారంభోత్సవంచేశారు. ఏర్పాట్టం బ్లాకు అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రశేఖరం విశ్వేశ్వరపూజచేశారు. ఉపాధ్యక్షుడు శ్రీ ట. అప్పలనాయుడు వందనసమర్పణ చేశారు.

శ్రీకాకుళంలో నృత్యనికేతన్

శ్రీకాకుళం, జులై 9: స్థానిక లలితకళా సమితి అధ్యర్యాన ఏర్పాటుచేసిన నృత్య నికేతన్‌కు జిల్లాకలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు యిటీవల ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ బి. రాజగోపాలరావు (ఎం.పి) అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

శ్రీకాకుళంజిల్లా ప్రాథమికోపాధ్యాయ సభ

మదనాపురం, జులై 5: శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయిసంఘం ఆరవ మహాసభ జులై 14-15 తేదీలలో శ్రీకాకుళంలో జరుగుతాయని, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సభను ప్రారంభిస్తారని ఆధ్యాపక సంఘ కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణమ్మ తెలియజేశారు.

విదేశ్య ఆస్ట్రేలియన్ ఆధిక్యతను అంతమొందించి వింబుల్డన్ ట్రాఫీని గెలుచుకొన్న అమెరికన్ విద్యార్థి మెకెన్లీ.

క్రీడారంగం

టెన్నిస్‌నుంచి విరమణకు ఎమర్సన్ దీర్ఘాలోచన

హారెండు పోటీలలో మెకెన్లీ గెలుపు

లండన్, జూలై 10: ఈ సంవత్సరపు వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొనగలదని ఆశించిన, క్వార్టర్ ఫైనలులోనే పశ్చిమ జర్మనీ ఆటగాడు బుంగర్‌చే ఓడిపోయిన ఆస్ట్రేలియన్ మేటి ఆటకాడు ఎమర్సన్ ఇక టెన్నిస్ రంగంలోనుంచి విరమించాలని యోచిస్తున్నట్లు చెబుతున్నది.

ఈ సంవత్సరాంతంలో టెన్నిస్‌కు ఆయన స్వస్తి [illegible] టెన్నిస్ మ్యాచీలలో పాల్గొంటున్నారు. మొన్నటి వింబుల్డన్‌లో క్వార్టర్ ఫైనలు ముందుపుట్టులో ఆర్. కృష్ణన్‌ను ఆయన వోడించివున్నారు.

మెకెనీపై ఎమర్సన్ గెలుపు

షేవెనింగ్‌షిన్ (హాలెండు), జులై 10: నిదవతేదీన ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ టెన్నిస్ మ్యాచీలో నింబుల్డన్ విజేత "ఫ్లక్" మెకెన్లీని ఆస్ట్రేలియన్ మేటి ఆటగాడు ఆర్. ఎమర్సన్ సరాసరి సెట్లలో 6-4, 6-4 గేములతో వోడించివేశారు.

దాదాపు 2000 మంది ప్రేక్షకులు రసవంతంగా సాగిన ఈ పోటీని అమితాసక్తితో తిలకించారు.

డబుల్స్‌మ్యాచీలో ఫ్రెషర్ (ఆస్ట్రేలియా) మెకెన్లీలు (అమెరికాలు), ఎమర్సన్ (ఆస్ట్రేలియా), ఫ్రాస్టన్‌లను (దక్షిణాఫ్రికా) 3-6, 6-3, 7-5 గేములతో వోడించారు.

మిల్స్-పోర్ట్ ట్రస్ట్ ఫుట్‌బాల్ పోటీ "డ్రా"

మద్రాసు, జులై 10: నేటి సాయంకాలం కార్పొరేషన్ స్టేడియమ్‌లో జరిగిన మద్రాసు ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డు టోర్నమెంటులో మొదటి రౌండ్ పోటీలో పోర్ట్ ట్రస్ట్, బి అండ్ సి మిల్స్ సమవుజ్జీ అయినవి.

రెండుజట్లూ చెరి ఒకగోలు చేసినవి. పోర్ట్ ట్రస్ట్ చివరి క్షణంవరకు ఒకగోలు నష్టంతో వెనుకపడి వున్నది కాని అప్పుడు వారి బెస్ట్‌సైడ్ రైట్ ఆంథోనీ దాస్ గోలు కొట్టి ఓటమి నివారించారు.

ఆట మొత్తంగా చూచినట్లయితే పోర్ట్ ట్రస్ట్ టీమే బలమైనది.

క్రీడాసామగ్రి దిగుమతి 54 వేల రూపాయలు మంజూరు

న్యూఢిల్లీ, జులై 10: విదేశాలనుంచి క్రీడాసామగ్రి దిగుమతిచేసుకొనేందుకు 54,000 రూపాయలకు సరిపడు విదేశీ మారకద్రవ్యాన్ని కేంద్రప్రభుత్వం పాటియాలాలోని జాతీయ క్రీడాసంస్థకు మంజూరు చేసింది.

పాటియాలా క్రీడాలయంలో శిక్షణవసతులు వృద్ధివరచే నిమిత్తంపై మొత్తం మంజూరు చెయ్యడమైనది.

వ్యాయామ విద్యాబోధకుల శిక్షణ సంస్థలో జిమ్నాసియా నిర్మాణానికి 85,000 రూపాయల మేరకు మూడు గ్రాంటులను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

టెన్నిస్ ఆటగాని సతి సునిజా కళాప్రదర్శనం

లండన్, జులై 7: [illegible] టెన్నిస్ [illegible] శ్రీ సుధీర్‌కుమార్ సతి శ్రీమతి సునితాకుమార్ వచ్చే ఏడాది ఫ్లారెన్స్‌లోని బెల్లీనీ గ్యాలరీలో తమ పెయింటింగ్సు ప్రదర్శించాలనుకుంటున్నారు.

ఈ ఏర్పాట్ల నిమిత్తం ఆమె భర్తతో సహా ఫ్లారెన్స్‌నీదుగా కలకత్తాకు రానున్నారు.

ఆమె ఆరేళ్ళనుంచి చిత్ర లేఖనాన్ని అభ్యసిస్తున్నారు. కళాశాలకు వెళ్ళి నేర్చుకున్నది లేదు కాని, బడిలో చదువుకుంటున్నప్పుడు నారు చిత్ర లేఖనాన్ని నేర్చుకున్నారు అప్పటినుండి చిత్ర లేఖనం గూర్చి పాఠాలు నేర్చుకుంటూనే ఉన్నారు. (నాఫెన్)

గీతా జ్ఞాన యజ్ఞం సమాప్తి

శుక బ్రహ్మాశ్రమ స్థాపకులకు కృతజ్ఞత

మద్రాస్, జులై 8: కాళహస్తి శ్రీ శుక బ్రహ్మాశ్రమ స్థాపకులు శ్రీ మత్పరమహంస పరివ్రాజక కాచార్యవర్య శ్రీ విద్యాప్రకాశానందగిరిచే జూలై 20 నుంచి జరుగుతున్న గీతా జ్ఞాన యజ్ఞము 7 వ తేదీతో సమాప్తమైంది. ప్రతిదినము అనేకమంది శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానములో జరిగిన ఈ యజ్ఞమునకు వచ్చి ప్రబోధములను విన్నారు.

శ్రీ యుతులు అమరావాలెట్టి రాజశేఖరం, శ్రీ పులిపాటి సోమసుందరం, దేవు వెంకటసుబ్బయ్య, పి. కృష్ణమూర్తి, జి. వరనయ్య, శ్రీమతి వేమా కుప్పస్వామిశ్రేష్ఠి మొదలైనవారు ఈ గీతా జ్ఞానయజ్ఞ నిర్వహణకు తోడ్పడినవారిలో వున్నారు.

శాశ్వత భిక్షకులను చేర్చి తద్వారా లభించే ఆదాయమును శ్రీవారి ఆశ్రమమందు నద్విని యోగము నరచుటకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఇంతవరకు 85 మందికి పైగా రు 200 చొప్పున చెల్లించి శాశ్వత భిక్షకులుగా చేరినట్లు శ్రీ పి. వి. రామారావు గురుగారు తెలియజేస్తున్నారు.

ఆంధ్ర కళాసమితి నూతన కార్యవర్గం

మద్రాస్, జులై 8:—దక్షిణ రైల్వే న్యూ జాయింటు ఆఫీసుల ఆంధ్ర కళాసమితి (పెరంబూరు) కి ఈ క్రింది వారు నూతన కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు.

వారు: అధ్యక్షుడు – శ్రీ ఎ. సుబ్బరామయ్య; కార్యదర్శి: శ్రీ బి. రామకృష్ణ; ఉప కార్యదర్శి: శ్రీ పి. వీరభద్రరావు; కోశాధికారి: శ్రీ యం. సి. బి. బాబు; ఆడిటరు: శ్రీ వి. కృష్ణమూర్తి; కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఎస్. యన్. వేణుగోపాల్, పి. హెచ్. నర్సింగ్, సి. వేములు, ఎ. ఎస్. నాగయ్య, పెంచలయ్య.

దువ్వూరులో రైతు మహాసభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, జులై 10: రాష్ట్ర నీటి పారుదలలమంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి జూలై 15 న కర్నూలుకు బయలుదేరుతున్నారు. ఆ మర్నాడు దువ్వూరులో జరుగనున్న రైతు మహాసభలో ఆయన పాల్గొంటారు. ప్రొద్దుటూరు, పులివెందల, కడప, కర్నూలులో చూచుకొని, జులై 19 కి తిరిగి ఆయన రాజధానికి చేరుకుంటారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, జూలై 13

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి, ముక్తావళి 7-15 పక్షి తాళం 7-20 సంగీత శిక్షణ 7-30 సంగీత రూపకములనుండి పాటలు 7-45 దేశభక్తి పాటలు: (హిందీ) 8-15 విజయవాడ వరకు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల. బంగారము దేశానికి ఆర్థిక సోపానత ప్రసంగం 1-30 వసంతోత్సవము సంగీత రూపకమునుండి పాటలు 1-40 హిం. వా. 2-00 బి వరకు 2-10 ఉ.వా. 2-20 బి వరకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం.వా. 6-20 సరళ ఉర్దూలో కార్యక్రమం 7-15 హామారా కర్తవ్య ప్రసంగం (హిందీ) 7-30 బి వరకు 7-45 విజయవాడ వరకు 8-00 పుస్తక సమీక్ష (ఉర్దూ) 8-15 ది మాజిక్ ఆఫ్ కలర్స్ ప్రసంగం 8-30 రేడియో వార్తా చిత్రం (ఢిల్లీనుండి రిలే) 8-40 విరాట సంగీతం 8-45 వరి చయ సత్రం 8-55 వేటిప్రసంగం 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-05 ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరకు 2-00 వాతావరణ సూచన, క్లారినెట్: విలియ విద్యాంసుడు 3-00 ఎ వరకు 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే) 7-45 ఎ వరకు 8-00 లయ విన్యాసం 8-15 ఎ వరకు 9-15 భారత దేశం చైనాభూతం 9-30 ఎ వరకు 11-05 ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి, ముక్తావళి 7-15 వేటిపిడుం 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందం 8-15 దేశభక్తి గీతాలు 8-30 జి. గోపాలరావు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 భారతదేశం: చైనాభూతం కూచుకం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగం 7-40 విరాట సంగీతం 7-45 సాంస్కృతిక సమీక్ష 8-00 ఫిల్మ్ సంగీతం 8-15 ఉభయకుశలోపరి–ప్రశంసలతో రాలకుజవాబులు 8-30 రే. చిత్ర (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 వేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-05 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడల్‌గలో 7-00 ఆటల్‌వాక్కు మత గ్రంథపఠనం: 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఎమ్. ఎస్. విశ్వనాథన్ 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ. 1-00 కదంబం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 వాద్య గోష్ఠి 2-25 యోగం సంతానం 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎస్. పి. పటరాజన్: వేణువు 6-00 విరాట సంగీతం 6-05 ప్రాంతీయ శ్రోయిగిళ్ 6-15 శ్రోయిది కురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) (తిరుచి నుండి రిలే) 7-15 త. వా. 7-30 సి. సరోజ, సి. లలిత 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 వాద్యగోష్ఠి 9-00 చిత్రగానం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరకు 7-15 సుప్రభాతం 7-30 ఎ వరకు 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 1-00 ఎ వరకు 1-40 గీతమంజరి 3-30 ముత్తుక్కుమియల్ (పిల్లలకు) 4-20 పిల్లలకు 5 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరకు 6-20 వాతావరణ సూచన, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఎస్. పి. పటరాజన్: వేణువు 7-15 సంగీతమాం 7-30 రాయు చూర్‌కోట్టై: పరిశోధనాత్మక నాటిక (తిరుచి నుండి రిలే) 8-30 ఎం. ఎస్. విశ్వనాథన్ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారత దేశం: చైనాభూతం 9-30 అఖిలప్రసంగం 9-40 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి, జనగణమన.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జులై 11.

శ్రీ కొలు [illegible] ఉస్మానియా, హైదరాబాదు.

1. సన్నబియ్యం	64/80
2. దడ్డుబియ్యం	50/53
3. [illegible]	54/58
4. సంబరు 19 బియ్యం	53/58
5. [illegible] బియ్యం	45/46
6. [illegible] 24 బియ్యం	
7. ఎస్. కె. [illegible] బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. [illegible] బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/46
12. దాష్టి జొన్నలు	37/39
13. పచ్చ జొన్నలు	35/38
14. పప్పు	140/146
15. కందులు	56/68
16. ఎర్ర కందులు	56/61
17. పెసలు	38/43 29
18. మినుములు	59 65
19. [illegible]	
20. తనులు	49/50
21. ఉలవలు	30.50/31.50
22. బెల్లము	80/102
23. మిర్చి	220/285
24. చింతపండు	40/79
25. ఉల్లిగడ్డ	20 23.50
26. గోధుమలు	60/65
27. ఎర్ర గోధుమలు	
28. ఒతి గోధుమలు	54/56
29. కుసుమలు	45/48
30. మువ్వలు	85/108
31. ఇలాతి పలుకు చిన్నవి	75/80

భారత్ ప్రధానలక్ష్యాలు దెబ్బతినకుండా...

విమాన రక్షణకు బ్రిటన్, అమెరికాల కొత్త పథకం

విమాన విన్యాసాలకు, శిక్షణకు ఏర్పాట్లు

ఎడింబర్గ్, జూలై 11 :

ఏ రాజ్యకూటంలోను చేరరాదనే భారత విధానానికి విఘాతం కలుగకుండా చైనా విమాన దాడులనుంచి భారత్‌ను రక్షించేందుకు బ్రిటన్, అమెరికాలు ఒక పథకాన్ని రూపొందించినట్లు నిన్న నిక్కడ రాజకీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

భారతప్రభుత్వానికి మొన్న ఈ పథకాని దక్షలు చేసినారట.

విమానరక్షణకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వాలమధ్య యింకా చర్చలు జరుగుతున్నందున కొత్తపరిణామాలపై ఏమీ వ్యాఖ్యానించ్యజాలనని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

చైనానుంచి భారత్‌కు విమానదాడి ప్రమాదము వుండగలపక్షంలో రక్షించేందుకు పూర్తి పెద్ద ఏర్పాట్లే జరుగుతున్నవని, చతుర్మాత్ర పథకమొకటి రూపొందిందని రాజకీయవర్గాలన్నాయి.

భారత ప్రభుత్వానికి అందజేసిన ప్రతిపాదనలలోని అంశాలను యిలా పేర్కొన్నారు:

(1) అమెరికా రాడర్ యంత్రసామగ్రితో సార్వత్రిక కేంద్రాల స్థాపన, మొదట ఈ సామగ్రిని సంచార యూనిట్‌లలోను, తదుపరి కొన్నివగరాలకు, ముఖ్యప్రాంతాలకు చేరువగల ప్రదేశాలలోను ఏర్పాటు చెయ్యాలి.

(2) రాడార్ వినియోగంలో భారతీయులకు శిక్షణనిప్పడం నిమిత్తం కొద్దిమంది అమెరికన్ సాంకేతిక ప్రవీణులను పంపాలి.

(3) భారత్‌కు బ్రిటన్ ఫైటర్ విమానాలను తదనంతరం సమకూర్చే అవకాశం వుంది. వాటికి గగనమండలంలో రాకెట్ల దాడిచే రాకెట్లు అమర్చబడి వుంటాయి.

(4) బ్రిటన్, అమెరికాలు భారత్‌లో అప్పుడప్పుడు సమష్టిగా విమానవిన్యాసాలు జరపాలి. అందులో అమెరికా, బ్రిటన్ విమానాలు, చైనా విమానికులు పాల్గొనాలి.

శబ్దాన్ని మించినవేగంతోపోయే విమానాలు ప్రాకృతిక అభ్యుదయరాజ్యాలనుంచి సంపాదించుకొనేందుకు భారత్ యత్నిస్తున్నది. బ్రిటన్, అమెరికాల విమానరక్షణ ప్రతిపాదనలో ఆ విమానాల ప్రస్తావనలేదని "వాషింగ్టన్ పోస్ట్" వ్రకటించింది.

పాకిస్తాన్‌ను మెప్పించడంకోసం జెట్‌విమానాల ప్రస్తావన మినహాయించబడిందని కూడా "వాషింగ్టన్ పోస్ట్" వ్యాఖ్యానించింది.

గత వారాంతంలో జరిగిన కెనడీ మాక్మిలన్ చర్చలలో ఈ పథకానికి తుది స్వరూప నివ్వబడింది. దీనిప్రకారం అప్పుడప్పుడు నిర్మితప్రదేశాలకు బ్రిటిష్, అమెరికన్ విమానదళాలు పంపబడుతవి. అచ్చటి భారత వైమానికదళాలతో కలసి శిక్షణాదివిన్యాసాలలో పాల్గొంటవి. చైనీయుల విమానదాడి పరిస్కారంకు ప్రాంతాలలోనే పై విన్యాసాలు జరుగుతవి.

గగనరక్షకవదానికి మారుగా పై రక్షణ పథకం తయారైనది.

కామన్‌వెల్తు రాజ్యాల విమానాల సహాయం

ఢిల్లీవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 10: ఆకస్మికాలంలో భారత్, అమెరికా, బ్రిటన్‌లు కొన్ని కామన్‌వెల్త్ రాజ్యాలుకలసి విమానరక్షణ విన్యాసాలలో పాల్గొనడానికి ఒక పథకాన్ని ఆయా ప్రభుత్వాలు పరిశీలిస్తూవున్నట్లు నేడిక్కడ అతి నిశ్చితమైనదిగా తెలియనచ్చింది.

ఉత్తర సరిహద్దులోని కీలకప్రాంతాలపై సంచారం అలవాటుచేసుకొనేందుకు, సౌకర్యాలు సదుపాయాలు తెలుసుకొనేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందనికూడా తెలుస్తున్నది.

వివిధ ప్రభుత్వాలు చర్చిస్తూ వున్నందువల్ల ఆ పథకంపై వ్యాఖ్యానించడానికి విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి సమ్మతించలేదు.

పాశ్చాత్యరాజ్యాల ప్రతిపాదనను భారత్ ఆమోదించగలదని వాషింగ్టన్‌లో విశ్వసిస్తున్నారు.

ఇరాక్‌లో కుర్దుల తిరుగుబాటు

మాస్కో, జూలై 10 : ఇరాక్‌లోని కుర్దులు తిరుగుబాటులో టర్కీ, ఇరాన్, సిరియా సాయుధ ప్రమేయం పెట్టుకున్నట్లు రష్యా ఆరోపించింది. ఈవిధంగా జోక్యంగా కల్గించుకోవటం రష్యాతో సహా ఇతర దేశాలన్నిటికీ పెద్ద బెదరను తెచ్చి పెట్టిందని రష్యా ఆరోపించినట్లు 'టాస్' ప్రకటించింది.

ఈ మూడు రాజ్యాల రాయబారులకు ఇరాక్ రాయబారికి రష్యా ప్రకటన అందజేయబడింది. శాంతియుతంగా జీవించే కుర్దులపై ఆయుధాలను ప్రయోగించటం ఇరాక్ రాజ్యంలో చీలికలు తెస్తుందని, విదేశాలలో ఇరాక్‌కున్న స్థానం దెబ్బ తింటుందని, వలన వారులకు అవకాశమిస్తుందని ప్రకటన తెల్పింది.

రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రై గ్రోమికో ఈ ప్రకటనను అందజేశారు. బ్రిటన్, ఇరాన్, టర్కీ, పాకిస్తాన్‌లతో కూడిన సెంటో కూటమి సభ్యత్వ రాజ్యాలు ఇరాక్ విషయంలో జోక్యం కల్గించుకుంటున్నాయని ప్రకటన ఆరోపించింది.

ఈ విషయాన్నే రష్యా నేడు భద్రతా సంఘానికి గూడా తెలియజేసింది. కుర్దు విప్లవంలో విదేశీ ప్రమేయాన్ని గూర్చి రష్యా ప్రతినిధి భద్రతా సంఘం అధ్యక్షునికి ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖను సంఘం సభ్యులకు అందజేయవలసిందిగా గూడా అయన కోరారు.

జోర్డాన్‌లో లక్ష్మీ మీనన్

హుస్సేన్ రాజుతో, ప్రధానితో మంతనాలు

అమ్మాన్, జూలై 10 : భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ గురువారి ఇచ్చటనున్నారు. ఆమె ఇచ్చట నాలుగురోజులపాటు వుంటారు.

శ్రీమతి మీనన్ నేడు జోర్డాన్ రాజు హుస్సేన్‌ను, ప్రధానమంత్రిని కలుసుకొని, ఆరబ్ రాజ్యాల సమస్యలను గూర్చి చర్చించారు.

మధ్యప్రాచ్యంలో రాజకీయ పరిస్థితులను పరిశీలించేమిత్తం ఆమె త్వరలో ఆరబ్ రాజ్యాలలోగూడా పర్యటించగలరని ఇచ్చటి భారత రాయబారి కార్యాలయంవారు ఒక ప్రకటన చేశారు.

భారత్‌కు సింహళం కొత్త రాయబారి

అమరసింఘే నియామకం

కొలంబో, జూలై 11 : భారతదేశంలో సింహళం హైకమిషనర్‌గా శ్రీ హర్బీ అమరసింఘేను నియమించగలరని తెలుస్తున్నది. పూర్వం ఈయన సింహళం ఖజానాశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ప్రస్తుతం భారతదేశంలో సర్ రిచర్డ్ అలువిహారే హైకమిషనర్‌గా వున్నారు. ఆయనస్థానే న్యాయమంత్రి శ్రీ శాస్ పి. పెరేరాను నేదా నియమించనున్నారు. కాని ఆయన్ను ఇటాలీ హైకమిషనర్‌గా పంపిస్తే ఆ న్యాయశాఖ మంత్రిపదవి నిరహేతుకం వస్తుంది. ప్రభుత్వరక్షణ సభ్యులు ఆమోదానికి లోనవుతే ఇంకొకరు లేరు గనుక, హైకమిషనర్ పదవికి ఇంకొకరిని నియమించవలసిన అవసరంకల్గింది.

అప్పుడు శ్రీ అమరసింఘేను ఇండియాకు పంపేటట్టు ఏర్పాటు చేయనున్నారు.

బ్రిటిష్‌రాణికి రస్సెల్ లేఖ

లండన్, జూలై 9: బ్రిటన్‌లో గ్రీక్ రాజదంపతులు సౌర్యడు నవట్ల అనుమతి తెల్పుతూ ప్రఖ్యాత తత్వవేత్త శ్రీ బెర్ట్రాండ్ రస్సెల్ నేడు బ్రిటిష్‌రాణికి అధికారిక లేఖ తెల్పారు.

ఈ అధికారిక లేఖ ఉత్తర్వుల్ని ఆయన స్వయంగా రాణిగారికి అందజేశారు.

రైల్వేసర్వీసు కమిషన్

మద్రాస్, జూలై 10; బ్రిగేడియర్ యం. కె. షరీఫ్‌ను రైల్వే సర్వీసుకమిషన్ సభ్యులుగా నియమించారు.

బీచివద్ద ఆడుకునే పిల్లవాడు సముద్రపునీటిని తాకితే, అడ్డుపెట్టే వారెవరు? చేతిలో వున్నదల్లా కిందపడేసి ముందుకు సాగిపోతాడు. అలాగే రాకుమారుడు "రజా" కూడాను. కాస్పియన్ సముద్రతీరాన ఇరాన్ చక్రవర్తి, మహారాణి "ఫారా" విశ్రమిస్తూండగా "రజా" పారేసుకున్న బోటీకోసం, కాస్త చల్లటినీటిలో అడుగుపెట్టేందుకు వెడుతున్నాడు. —యు. పి. ఐ.]

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

సుబ్రహ్మణ్యం, కామరాజ్ గార్ల ఆశాభావం

నాగార్జున సాగర్, జూలై 11 : భారత ఆహార సమస్య, ముఖ్యంగా బియ్యం కొరత సమస్య పరిష్కారమవడానికి వీలుగా, దేశ శ్రేయస్సుకోసం బ్రహ్మాండమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణము త్వరగా పూర్తి చేయబడుతుందనే ఆశాభావాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గార్లు వ్యక్తపరచారు.

శ్రీయుతులు కామరాజ్, సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గార్లు మొన్న నాగార్జున సాగర్‌ను సందర్శించారు. ఇంజనీర్లు శ్రీ జస్టారావు, శ్రీ బి. హెచ్. నరసింహారావు గార్లు మంత్రులకు నాగార్జున కొండపై పురావస్తు త్రవ్వకాల ప్రాంతాన్ని, కుడి, ఎడమ కాల్వలు పోయే పర్వత బిలాలను, డాంసలన్ని చూపించారు. ప్రాజెక్టు వద్ద పనిచేస్తున్న అధికారులను కార్మికులను మంత్రులు అభినందించారు.

తాము దిగిన అతిథిగృహం ఆవరణలో మంత్రులు మామిడిమొక్కలను నాటారు.

ఖట్మాండు త్రిశూలి రోడ్డు నిర్మాణం

ఖట్మాండు, జూలై 10 : ఖట్మాండు నుండి ట్రిబాలిదాకా 50 మైళ్ల రోడ్డును నిర్మించడానికి, ఖట్మాండు విమానాశ్రయంలో విమానాల "హేంగర్"ను నెలకొల్పడానికి, ఖట్మాండులోయలో అదర్శపాఠశాల నెలకొల్పడానికి భారతదేశం, నేపాల్‌లు ఒప్పందం కుదుర్చుకొన్నాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి ఈ అన్ని కార్యక్రమాలను భారతదేశం నిర్వహిస్తున్నది.

ఈ అన్నీ కార్యక్రమాల నిర్వహణకు రు 6661920 లు ఖర్చవుతుంది.

నేపాల్‌కు భారతదేశం 35 కోట్ల రూపాయలదాకా ఆర్థికసహాయం చేస్తున్నది. ఆ సహాయంలో భాగంలోనే పైన పేర్కొన్న కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

వెయ్యి మెగావాట్ల ప్రాజెక్టుగా త్వరలో కొత్తగూడెంథర్మల్ కేంద్రం మార్పు

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి: దుక్కిఇనుముకర్మాగారం స్థాపనకుఅవకాశం

కొత్తగూడెం, జూలై 11 :

ఆంధ్రప్రదేశ్ కేరళ ఇతర రాష్ట్రాలకుగూడా విద్యుత్ సంపత్తిని పంచేందుకు వీలుగా 120 మెగావాట్ల కొత్తగూడెం థర్మల్ కేంద్రమును 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే పెద్ద విద్యుత్ కేంద్రంగా మార్చవచ్చునని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులతో చెప్పారు.

బొగ్గు, నీరు, ఇనుపఖనిజం లభ్యమవుతున్న దృష్ట్యా కొత్తగూడెంలో దుక్కిఇనుము కర్మాగారం స్థాపించే అవకాశమున్నదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

సింగరేణిగనులు సక్రమంగా నిర్వహించబడుతున్నవని, గనులలో బొగ్గుఉత్పత్తి ప్రణాళికా లక్ష్యాన్ని అధిగమించినవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పడం తమకు సంతోషంగా వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణము మందకొడిగా జరుగుతున్నదని, ఈ ప్రాజెక్టుకు రు 20 కోట్ల కేటాయించివుండగా ప్రస్తుతము రు 10 కోట్లు మాత్రమే ఖర్చు చేయబడుతున్నదనీ, అనుకున్న కార్యక్రమం ప్రకారం ప్రాజెక్టు పనిని ముగించకపోతే ఆర్థికానికి కేటాయించిన ధనము నిరుపయోగమయిన పెట్టుబడి అయిపోతుందని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

అంతకుముందు, ఉన్నతాధికారులు వెంటరాగా కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, సింగరేణి బొగ్గుగనులను సందర్శించారు. బేరియం కెమికల్ ఫాక్టరీనికూడా సందర్శించారు. ఈ ఫాక్టరీలో ఈ సంవత్సరాంతంలోగా ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

రిటైరు అయిన టీచర్లకు ఉద్యోగాలు

ప్రభుత్వ వివరణ

హైదరాబాదు, జూలై 10 : అర్హతగల వారు లభించనప్పుడు లేదా వరిపాలనా అవసరాలనుబట్టి ఆర్హతగలవారిలో రిటైరుఅయిన ఉపాధ్యాయులను మరల తీసుకోవచ్చని ప్రభుత్వము వుత్తర్వుచేసింది. ఈ సూత్రము లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్‌కు కూడా వర్తిస్తుందని ప్రభుత్వ ప్రకటనద్వారా తెలుస్తోంది.

ప్రధానోపాధ్యాయులు, వైస్‌ప్రిన్సిపాల్స్‌ను తీసుకునేపక్షంలో వారిని టీచర్లుగా, లెక్చరర్లుగా తీసుకుంటారు.

రామచంద్రపురం కర్మాగారం:

జెకోస్లోవాకియానుండి రు. 342 లక్షల యంత్రాలు

చెక్కో ఎక్స్‌పోర్టుతో ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 10 : రామచంద్రపురం భారీవిద్యుత్పరికరాలఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 342 9 లక్షల ఖరీదైన యంత్రాలు, పరికరాలను చెకోస్లోవేకియా సరఫరా చేయనున్నది. ఈ ఒప్పందంపై నేడిచట భారత భారీవిద్యుత్పరికరాలకంపెనీ, చెక్ కంపెనీ మెసర్స్ చెక్కో ఎక్స్‌పోర్టు అధికారులు సంతకాలు చేశారు.

ఈ ప్రాజెక్టు ఆంధ్రలోని పెద్ద పారిశ్రామిక ప్రాజెక్టులలో ఒకటి. ఈ ఫ్యాక్టరీ విద్యుత్కేంద్రాల కవరపైన ఆవిరి టర్బైనులు, టర్బో ఆల్టర్నేటర్లను ఉత్పత్తి చేస్తుంది. భారత్—చెక్ ఆర్థిక సహాయంతో దేశంలో నెలకొల్పబడుతున్న భారీ ప్రాజెక్టులలో ఇది ఒకటి. మిగతాని మద్రాసు తిరుచినాపల్లిలోని భారీ బాయిలర్ల కర్మాగారాలు, రాంచీలోని భారీ యంత్రపరికరాల కర్మాగారం, ఫౌండ్రీపార్జి ఫ్యాక్టరీ.

వప్పందంపై భారత కంపెనీ అధ్యక్షుడు, శ్రీ కె. బి. బాదుర్, చెక్కో ఎక్స్‌పోర్ట్ డైరక్టర్, శ్రీ పాబూస్కా సంతకాలుచేశారు.

భారత్‌చే అమెరికా ట్రాన్స్‌మిటర్ కొనుగోలు

బాకీ తీర్మానానికి కొత్తపద్ధతి

న్యూఢిల్లీ, జూలై 10 : ఆకాశవాణి అగ్నేయాసియాకు చేసే ప్రసారాలకు వినియోగించే నిమిత్తం భారత్ అమెరికావద్దనుండి శక్తివంతమైన ఒక ప్రసారయంత్రాన్ని కొంటున్నది. ఈ వప్పందంపై నిన్న ఇచ్చట సంతకాలు జరిగాయి.

ఈ ట్రాన్స్‌మిటర్ ఖరీదు కోటి రూపాయలు. ఈ మొత్తాన్ని భారతదేశం రోజుకు మూడుగంటల చొప్పున ఓ. జి. ఎ. (వాయిస్ ఆఫ్ అమెరికా) కార్యక్రమాలను ఆకాశవాణి ముఖంగా ప్రసారం చెయ్యడంద్వారా తీర్చుకునే ఏర్పాటుపై ఈ ఒప్పందం కుదిరింది.

వప్పందంపై మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్‌సింగ్, అమెరికా దౌత్యప్రతినిధి వర్గంలోని ప్రభుత్వ వ్యవహారాల పలహోదారు, శ్రీ విలియంవెథర్‌బై సంతకాలు చేశారు.

శ్రీ త్యాగరాజస్వాముల ద్వితీయ వార్షికోత్సవం

నెల్లూరు, జూలై 10 : నెల్లూరుజిల్లా కోట గ్రామంలో శ్రీ శివాలయప్రాంగణమున ఈ 16 నుండి 20 వ తేదీవరకు శ్రీ త్యాగరాజస్వాముల వారి ద్వితీయ వార్షికోత్సవములు జరుపబడును.

మీ ఊరిలో మందులు అందుబాటులో లేవా?
ఐరిస్ సిరాలు
రకరకాల కలయికలతో తయారు చేయబడినవి,
కొలుకూడు-1 కు రూపాయలు-20

డాక్టర్ వృత్తి చేయండి!
విద్యార్థులారా! మీరు ఇప్పుడు మీ ఇంటివద్దనుండి మీ పూర్వీకులు ఇచ్చిన మందులతో చదువు, గౌరవమైనట్టి రిజిస్టర్డు కాలేజ్‌వారి డిప్లొమా పొందండి. ప్రిన్సిపాల్ చదువు.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

TRAYONS
అధునాతనమైన పద్ధతిని ట్రేయాన్స్ ట్రేయోఫేన్‌తో ప్యాకింగ్ చేయడం ద్వారా మీ అమ్మకం సమస్యలను పరిష్కరించుకోండి

మీ ఖాతాదారులు ఇట్టి తెలికగా తినికొని పోగలందులకు అనువుగాను కొనబోయే ముందు వాటిని చూడడానికి వీలుగాను మీరు అమ్మే వస్తువులను ప్యాక్ చేసి వుంచడం వర్తమాన మంచిది. అయితే, మీరు అమ్మే వస్తువులను విడిగా వుంచితే, తడవ తడవ వచ్చే ఖాతాదారులు తిసి చూడడంవల్ల అవి గాలికి ఎండడమేగాక, చెడిపోవిమ్మ కూడా. అందుచేతనే రోజు రోజుకూ తమ వస్తువులను ట్రేయాన్స్ ట్రేయోఫేన్ ప్యాక్‌చేసి ఉత్పత్తిదారులు అంగీకారం పెడుతున్నారు.
స్టాకిస్టులు: రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 61, శెంభుదాస్ స్ట్రీట్ మద్రాసు-1 ఫోన్: 21641 గ్రామ్స్: "CELYARN"

బ్రాంచీలు:
కోకో: 3253. గ్రామ్స్: "CELYARN" 68/416, మెయిన్ రోడ్, సెవాపేట్, సేలం.
కోకో: 2598. గ్రామ్స్: "CELYARN" 114/ఎ, సౌత్ మాసీ స్ట్రీట్, మధురై.
కోకో: 3441. గ్రామ్స్: "RAYONS" యునైటెడ్ ఇండియా బిల్డింగ్, అవనాశి రోడ్, కోయంబత్తూరు.

పిల్లలు కోరి తినేవి
కృష్ణా స్వీట్స్
అచ్చమైన పంచదార చెఱకు నుంచి తీసిన చక్కెరతో ఆరోగ్య సూత్రాల ప్రకారం తయారుచేయబడిన కృష్ణా స్వీట్స్ పిల్లలకు కావలసిన అదనపు శక్తిని చేకూర్చగలవు.
Krishna SWEETS
ఉత్పత్తిదారులు: ది కె. సి. పి. లిమిటెడ్, 38, మౌంట్ రోడ్, మద్రాసు-6
K.C.P. 21SA

సమితి విద్యా వ. సభలో పోర్చుగల్ పాల్గొనే హక్కు

అమెరికా ప్రతినిధి మద్దతు: అసహనం వల్ల ప్రపంచ సంస్థకు దెబ్బ అని స్టీవెన్సన్

న్యూఢిల్లీ, జూలై 11 :

విద్యా విషయాలకు సంబంధించిన సమితి అంతర్జాతీయ మహాసభలో పాల్గొనటానికి పోర్చుగల్ హక్కును అమెరికా సమర్థించింది. ఈ సమావేశంనుంచి పోర్చుగల్, వారంరోజుల క్రిందట బహిష్కరింపబడ్డది.

ఐక్యరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్, సమితి ఆర్థిక సామాజిక మండలిలో నిన్న మాట్లాడుతూ ప్రజాస్వామిక సూత్రాలు, క్రమశిక్షణ విధానాలు వ్యతిరేకంగా అసహనంతో వ్యవహరించటం ద్వారా సమితి సంస్థ యొక్క సామర్థ్యంపై దెబ్బతీయరాదన్నారు.

ఆఫ్రికాలో పోర్చుగల్ అనుసరిస్తున్న వివక్ష విధానంద ష్ట్యా, సమితి విద్యాసంస్థలూ సమావేశంనుంచి వెళ్లిపోవలసినదిగా పోర్చుగీసు కోరుతూ ఆఫ్రికన్ దేశాలు సమర్పించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించినందుట పోర్చుగల్‌ను బహిష్కరించిన సంగతి తెలుసు కదా.

ఈ సమావేశాలకు 92 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

ఈ సమావేశంలో పాల్గొన్న అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు జాన్. హెచ్. షీహన్ తన యిక్కడ ఒక ప్రకటనచేస్తూ, నిబంధనల ప్రకారం ఈ సమావేశానికి తగ్గ నిర్మాణక్రమాన్ని మార్చే హక్కుకలదన్నారు. సమితి విద్యా సాంస్కృతిక సంస్థ అంతర్జాతీయ విద్యా కేంద్రాల సమస్యలు అధ్యయనంలో ఈ సమావేశం నిర్వాటు చేయబడ్డది.

ఈ తీర్మానం చెల్లదని కాబట్టి అది న్యాయవిరుద్ధమైనదని అయన పేర్కొన్నారు.

ఈ తీర్మానం ఆమోదింపబడుటంవల్ల సమావేశంలో పాల్గొనటానికి పోర్చుగల్ కుగల హక్కుకు విఘాతము కలుగదనిఆయన చెప్పారు. ఇది అమెరికా ప్రభుత్వ దృక్పథమన్నారు.

పోర్చుగల్ బహిష్కరణను ఘోర బలపరచలేదు

న్యూఢిల్లీ, జూలై 10 బహుశా యిటీవల జరిగిన 92 దేశాల అంతర్జాతీయ విద్యా మహాసభనుంచి పోర్చుగల్‌ను బహిష్కరించటానికి ప్రతిపాదించబడిన తీర్మానాన్ని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం బలపరచక పోవటం యిక్కడ ఒక విశేషం గమనించారు.

ఆఫ్రికా దేశాలు ప్రతిపాదించబడ్డ తటస్థ దేశాలు చేసిన ఒక పనిగల ఒక తీర్మానాన్ని మాత్రమే కాకుండా, పోర్చుగల్ బహిష్కరణను ఒక సమగ్రమైన తీర్మానాన్ని రాబోయే విద్యాసంస్థ యొక్క సమావేశం యొక్క అజెండాలో అజెండాలో అంశాన్ని ప్రయోజనకరమైనదిగా పాకిస్తాన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

మాట్నీతో నేడే చూడండి!
వి.యస్.యస్ ఫిలిమ్స్
జ్ఞానసుందరి (తెలుగు)
మాటలు: జగన్నాథ్, శివరాం
పాటలు: మల్లాది
సంగీతం: వేలూరి కృష్ణమూర్తి



ప్లేబాక్: M.S. రాజేశ్వరి, P. లీల, P. సుశీల, S. జానకి, ఘంటసాల, A.M. రాజా, P.B. శ్రీనివాస్....
వివరములకు: V.S.S. ఫిలిమ్స్ ప్రొడ్యూసర్స్ & డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-3.

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్నామ సం॥ ఆషాఢ బహుళ షష్ఠి శుక్రవారం

1963 సం॥ జూలై 12 శుక్రవారం శు॥ షష్ఠి రా. 10-33; పూర్వాభాద్ర ప. 3-3; వర్జ్యం రా. 11-11 ల 12-43 కు.

బ॥ సప్తమి జూలై 13 శనివారం శ॥ సప్తమి రా. 8-33; ఉ॥ భా. ప. 12-54; వర్జ్యం రా. 12-13 ల 1-44 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపర యుత్రియము తనమనంబునకగు దా
పొరులకు వలి సేయకునిటి
నెరయుణము పరమధర్మపథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ బహుళ షష్ఠి శుక్రవారం

బస్సుల జాతీయం

బస్సు సర్వీసుల జాతీయీకరణనువిస్తరింపచేయడం సాధ్యమైనంతవరకూ తగ్గించాలని అవకాశం ఉన్నచోట్ల వాయిదా వేయాలని కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం పంపిందన్న వార్త నిజమైతే, ప్రస్తుత పరిస్థితుల్లో అది చాలా సముచితమైన ఆదేశమేననాలి. జాతీయీకరణ ప్రభుత్వదృష్టిలో మంచిదే అయినా, దేశంలో సామ్యవాద సమాజస్థాపనకు అది అత్యంత ఆవశ్యకమనుకున్నా, అందులో గల కష్టనిష్టురాలు, ముఖ్యంగా డబ్బు ఖర్చు మూలి కొంత తమాయించక తప్పడంలేదు. మామూడవ ప్రణాళికలో రోడ్డు రవాణా జాతీయీకరణ కార్యక్రమం విస్తరణకు కేటాయించిన నిధిలో సగ్గు మొదటి రెండేళ్ళలోనూ ఖర్చయిపోయిందని, ఇక డబ్బు ఆశ్చేలేదని ప్రణాళికాసంఘం సలహా. మూడవ ప్రణాళికలో కొత్తబస్సుసూట్లను కేటాయించేసి అదనంగా 7500 బస్సులను సమకూర్చాలన్న ఉద్దేశ్యంతో 26 కోట్లు కేటాయించారు. ఇందులో ఖర్చు అయిన బాదాపు 13 కోట్లతో ఎన్నిరూట్లు జాతీయమైనవో ఎన్ని బస్సులు అదనంగా సమకూర్చారో తెలియదు. అదిగాక కొత్తమార్గాలలో సర్వీసులను జాతీయంచేయాలంటే ప్రణాళికలో కేటాయించిన ఈ మొత్తమే సరిపోదు. సర్వీసులకు అనువైనట్లుగా రోడ్లు నిర్మించడానికి, బస్సులు, వర్క్ షాపులు వగైరా కావాల్సి ఉంటుంది. ఇదంతా ఇప్పటి స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం చేతనయ్యే పనేనా? కనుక ఈ సాధకబాధకాలన్నీ గమనించి జాతీయీకరణను తగ్గించడమే గాదు అసలు వాయిదా వేయడం మంచిపని.

పెకింగ్ యాత్రికులకు ప్రయాణపత్రాలు

భుట్టోకు శ్రీశంకర్‌రావుదేవ్ విజ్ఞప్తి

రాధికాపూర్, జూలై 10: తూర్పుపాకిస్తాన్‌గుండా చైనాకు యాత్ర సాగించడానికి వీలుగా "వీసా" పత్రాలను ఇప్పించవలసిందిగా కోరుతూ పెకింగ్ శాంతియాత్ర బృందం నాయకుడు శ్రీ శంకరరావ్‌దేవ్ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టోకు ఒక తంతి పంపారు.

ఈ తంతి నిన్న వెళ్లింది. తమ ప్రతినిధులలో ఒకరికి ఆయన్ను మాడ్డానికాగాని, లేక తూర్పుపాకిస్తాన్‌లో ఆయన ప్రతినిధిని చూడ్డానికాగాని అనుమతించవలసిందిగా శ్రీ శంకరరావ్‌దేవ్ ఇందులో శ్రీ భుట్టోను అర్థించారు.

ఇది ఇట్లావుండగా నిన్నటినుంచి ఈ యాత్రికులు ఇక్కడ, సత్యాగ్రహాంతోపాటు దివాఉపవాసాలుగూడా ప్రారంభించారు.

మెట్పల్లి సమితిలో స్వచ్ఛంద కృషి

హైదరాబాద్, జూలై 10: కరీంనగర్ జిల్లా మెట్పల్లి పంచాయతీసమితి ప్రాంతములో 68 మంది స్వచ్ఛందసేవకులు ఒక చిన్న తూముప్పు వంతెనను ఆరురోజులలో నిర్మించారు. బండలింగాపురంలో రు 1800 లు విలువగల రాస్తాను నిర్మించారు. 19 మంది స్వచ్ఛందసేవకులు ఆయిలాపురం గ్రామంలో రు 600 లు విలువగల బావిని త్రవ్వారు.

పి. యు.సి. స్థానాలుఖాళీ

మద్రాస్, జూలై 10: రాష్ట్రంలో వివిధశాఖలలో 500 పి. యు, సి, స్థానాలు ఖాళీగావున్నట్లు విద్యామంత్రి శ్రీ యం. భక్తవత్సలంకు అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది. పదేశానికి రద్దీ నగరములోని కొన్ని పదశాలల్లో మాత్రము వుందని మంత్రి అన్నారు. తమిళములో బోడించే డిగ్రీ తరగతులలో చేరినవారు కొందరు ఇంగ్లీషుకు మారుతున్నట్లు తెలియజేశారు.

మనరాష్ట్రానికి సంబంధించినంత మటుకు బస్సుసర్వీసు జాతీయీకరణకార్యక్రమం 1958 లో ప్రారంభమైనా నేటివరకూ అది ఒక రూపానికి రాలేదు. తృతీయప్రణాళిక అంతానికి రాష్ట్రమంతటా ప్రైవేటు బస్సు సర్వీసనేదిలేకుండా చేయాలన్న ఉత్సాహం సన్దుమణిగింది. ఇప్పటికి నాలుగుజిల్లాలకు మించి జాతీయంచేయలేకపోయారు. ఈ నాలుగుజిల్లాలలోనూ విజయవాడ మొదలైనచోట్ల బస్సు సర్వీసు ఇంకా ప్రైవేటు యాజమాన్యంచేతుల్లోనే నడుస్తోంది. పైగా జాతీయం చేసిన చోట్ల బస్సు సర్వీసులు చాలా అధ్వాన్నంగాఉంటూ ప్రజలలో నానాటికి అసంతృప్తి పెరుగుతోంది. కర్నూలు జిల్లాలో జూన్ 30 న బస్సు సర్వీసు జాతీయీకరణ సభలో మాట్లాడుతూ "ఆంధ్ర ప్రాంతంలో బస్సుల జాతీయీకరణ కాస్త దెబ్బతిన్నదని" రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ గురుమూర్తే ఒప్పుకున్నారు. వెనుకటికన్నా ఎక్కువ ఛార్జీలు చెల్లించవలసి రావడమేగాక, ఒక్కొక్కరూటుకు తగినన్ని బస్సులులేక, ఉన్న బస్సులు సకాలంలోబయలు దేరక బయలుదేరినవి మధ్యలో చెడిగమ్యస్థానంచేరక ప్రయాణికులు యమయాతనలు పడుతూ, ప్రైవేటు సర్వీసులే నయమనుకుంటున్నప్పుడు, జాతీయీకరణ కాస్త గాదు, చాలామటుకు దెబ్బతిన్నదనే అంగీకరించక తప్పదు.

ప్రజల ఇబ్బందులతో తమకు నిమిత్తంలేదనుకున్నా తతిమ్మా అన్నిజిల్లాలలో బస్సు సర్వీసులను జాతీయం చేయాలంటే అనంతరామన్ కమిటీ అంచనా ప్రకారం 18కోట్లు పెట్టుబడిద్రవ్యం, 2000 కొత్తబస్సులు, డిపోలు, వర్క్‌షాపులు వగైరా కావాల్సి ఉంటుంది. ఇదంతా ఇప్పటి స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం చేతనయ్యే పనేనా? కనుక ఈ సాధకబాధకాలన్నీ గమనించి జాతీయీకరణను తగ్గించడమేగాదు అసలు వాయిదా వేయడం మంచిపని.

అమెరికా - భారత్‌ల పరస్పర అవగాహన

తమ ఉద్యోగకాలంలో జరిగిన వృద్ధిపై రాయబారి గాల్‌బ్రెయిత్ సంతృప్తి

న్యూఢిల్లీ, జూలై 10: అమెరికా రాయబారిగా తాము ఇక్కడ వున్న ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఉభయ దేశాల మధ్య పరస్పర అవగాహన అత్యధికస్థాయికి వెళ్ళిందనీ, తాము ఆత్యంతసంతృప్తితో ఈఉద్యోగం విరమించి వెడుతున్నారనీ శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బ్రెయిత్ నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రధానమంత్రి నెహ్రూతో రాజకీయ రాయబారాలూ, సాయిలా సాయిలా సంభాషణలు జరిపే అపురూప అవకాశం కలగటం ఒక భాగ్య విశేషంగా తాము ఎంచుకొంటున్నారనీ, ఇది చిరస్మరణీయమయిన అనుభవమనీ శ్రీ గాల్‌బ్రెయిత్ అన్నారు.

భారత భూమిపై ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించటానికి అధ్యక్షుడు కెనెడీ తమను ఇక్కడికి పంపలేదని వచ్చిన కొత్తలో తాము ప్రధాని నెహ్రూకి విన్నవించారనీ, మరే దేశాన్ని విమర్శించకుండా అమెరికాకు ప్రాతినిధ్యం వహించటం సాధ్యమేనని తాము కనుగొన్నారని ఆయన అన్నారు.

మా ఉద్యోగ కాలంలో అతి ప్రధానమైన సంఘటనగా మీరు భావించేది ఏది అని అడగగా, శ్రీ గాల్‌బ్రెయిత్ ఇట్లా అన్నారు: గత సంవత్సరం చైనావారు జరిపిన దండయాత్ర అప్పుడు నేను చేసిన పని. నా జీవితంలో అంత నిర్విరామంగా ఎన్నడూ పనిచేయలేదు. ఇప్పుడు చూస్తే ఎంతో తృప్తి కలుగుతుంది.

ఆ తీరున సరిహద్దును ఉల్లంఘించి వచ్చిన చైనాను శిక్షించేందుకు పంపిన సహాయం పంపటానికి అయే 'ఖర్చు'ను లెక్కకట్టటం కంటే, అది తక్షణం వచ్చేటట్లు చూడటం ముఖ్యమైనదని నేను భావించాను. భారత ప్రజానీకానికీ, ముఖ్యంగా భారతసాయుధ దళాలకూ తమకూ అండగా ఉండే మంచి మిత్రులు ఉన్నారనేది చూపటం అవసరం అని తలిచాను భారత ప్రభుత్వానికి రవాణా విమానాలు అవసరంగా కావాలన్నది విదితం కావటంతోటే, నేమా అధ్యక్షునికి, కొన్ని విమానాలు పంపగలరా అని సత్వర సందేశం పంపాను. ఏమి జరిగిందో తెలుసా. నేనన్న అధ్యక్షుని సందేశం అందకుముందే, మర్నాటి మధ్యాహ్నానికల్లా విమానాలు పాలం విమానాశ్రయానికి రావటం ప్రారంభమైంది. మా అధ్యక్షుని జవాబు ఆ రాత్రి చాలా ప్రొద్దుపోయిన తర్వాత అందింది.

నేర్చుకొన్న విషయాలు

భారతదేశం నుంచి తాము చాలా విషయాలు నేర్చుకొన్నట్లు కూడా శ్రీ గాల్‌బ్రెయిత్ అన్నారు. ఒకటి రెండు ఉదాహరణలు కూడా ఇచ్చారు. ఒకటి— భారత ప్రభుత్వం తన విధానాలను అనుసరించటంలో చూపే పట్టుదలా, దీక్షా. పరియైన కారణాలు ఉంటేగాని అది తన మార్గాన్ని మార్చుకోదు. మొత్తంమీద అది శక్తివిచ్చేటటువంటిది. ఆ ధోరణిని నేను ప్రశంసిస్తాను.

రెండవది: పాశ్చాత్య దేశాలలో కంటే ఇక్కడ ప్రభుత్వం పౌర ఉద్యోగాలలో ఎక్కువ నమ్మకాన్ని విశ్వాసాన్ని చూపుతుంది. అమెరికా పరిపాలనా వ్యవస్థలో కంటే ఇక్కడి పరిపాలనా వ్యవస్థలో కీలకం అంశం చాలా మేలైనట్టిదని నా అభిప్రాయం.

శ్రీ గాల్‌బ్రెయిత్ మన ఆర్థిక ప్రణాళికలు అమలు అవుతున్న తీరును ప్రశంసించారు. వాటిని అమలు చేయటానికి పంపిన తెలివి తేటలు కలవారికి ఇక్కడ లోటేమీ లేదని కూడా అన్నారు. అయితే అన్నిటినీ ప్రధానంగానే ఎంచే దోరణి కన్పిస్తుందని, అట్లా కాక కీలకమైన వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వటం అవసరమనీ ఆయన అన్నారు.

స్వదేశం వెళ్ళిపోయేముందు శ్రీ గాల్‌బ్రెయిత్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగించటం ఇదే కడపటి కాగలదు.

లక్షన్నర రూపాయల దొంగసామాను జప్తు

బొంబాయిలో ఇద్దరి నిర్బంధం

బొంబాయి, జూలై 10: బంగారం, స్టువాచీలు ఇటలీ కార్పెట్లు అమెరికన్ టూపెర్స్ చెక్కులు వగైరా మొత్తం ఒక్కన్నర రూపాయలు విలువచేసే దొంగ సామానుతో స్థానిక పోలీసులు వేడిక్కడ ఒక మేడలో పట్టుకొన్నారు.

అక్కడ నివసిస్తున్న ఇద్దరిని తప్పుదిండి దర్యాప్తు నిమిత్తం కస్టడీలో అధికారులకు అప్పగించారు.

పట్టుబడిన బంగారం 9000 గ్రాములు వుంది. దీని ఖరీదు 95 వేల రూపాయలని అంచనా. స్టువాచీలు 321. వీటి ఖరీదు 45 వేల రూపాయలని లెక్కకట్టారు. ఇటలీ కార్పెట్లు 3 వేల రూపాయల విలువ చేస్తాయట అమెరికా ట్రావెలర్స్ చెక్కులు 120 డాలర్లకు వున్నాయట.

ధరల పెరుగుదలను అరికట్టే చర్యలు

ప్లానింగ్ కమీషన్ పథకం

న్యూఢిల్లీ, జూలై 10: నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూసే నిమిత్తం ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగంద్వారానే వాటిని సక్రమంగా పంపిణీ చేయుటకు మెట్లాగో ఆలోచించేందుకు ప్లానింగ్‌కమిషన్ త్వరలోనే వివిధ మంత్రుల సమావేశం ఏర్పాటుచేయబోతున్నది.

ఇదే లక్ష్యంతో, సహకార పరిశ్రమశాలల స్థాపనవంటివాటిలో పెట్టుబడుల్ని పెట్టి ఇదివంటిదేమో కూడా ప్లానింగ్ కమిషన్ ఆలోచించబోతున్నది.

ప్రధానమంత్రి నెహ్రూగారి అధ్యక్షతన నేడు జరిగిన ప్లానింగ్ కమిషన్ సమావేశంలో ఈ నిర్ణయాలు జరిగాయి. ఈ సమావేశానికి కమిషన్ సభ్యులు యూనస్మంది హాజరు.

ధరల పరిస్థితికాక, దేశంలో ఆర్థికపరిస్థితికూడా స్థూలంగా ఈ సమావేశం సమీక్షించినట్లు తెలిసింది. మూడవప్రణాళిక ఇంతవరకూ సాధించిన ఫలితాలనూ, వార్షికప్రణాళికకు సంబంధించిన విషయాలనూ కూడా చర్చించివారట ఈ విషయాలను వివరంగా చర్చించేందుకు పెద్దాయనకు 14,15 తేదీలలో జాతీయ అభివృద్ధిమండలి సమావేశం జరగబోతున్నది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు గుల్జారీలాల్‌నందా నేటి సమావేశానంతరం పత్రికలవారితో మాట్లాడుతూ ఇట్లా అన్నారు సమస్టిలేదా సహకార పరిశ్రమశాలలే ధరలు పెరగకుండా చేసేందుకు సరిపోని మార్గమని ప్రస్తుతానికి నా అభిప్రాయం. ఇవన్నీ సంబంధించిన విషయాలలో కంట్రోళ్ళద్వారా ప్రభుత్వం జోక్యం నాకు ఇష్టంలేదు. అయితే కంట్రోళ్ళు అవసరమైతే వాటిని సక్రమంగా అమలు జరిపితే.

కంటోలీకి సంబంధించి ప్రస్తుతం వున్న నిర్బంధాలను ప్లానింగ్ కమిషన్ (జస్టిగా పరిశీలిస్తుంది, వీటిని విస్తృతం చేయగల అవకాశాలున్నాయేమో ఆలోచిస్తుంది. సహకారపరిశ్రమశాలల సందర్భంలో అందుకు సంబంధించిన మంత్రులూ అధికారులూ సమావేశమై ఇప్పటి పరిస్థితిని సమీక్షించి, లోటుపాటు సు కనుగొని స్థానికంగా లక్ష్యంగా పెట్టుకొన్న పని సంపూర్ణం సాధ్యమేమో ఆలోచిస్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో ప్రారంభమైన సహకార పరిశ్రమశాలలకూ 959 వాడకందారుల సహకారసంఘాలు ఏర్పడినవి. టోకువ్యాపారం చేసే సహకారసంఘాలు 89 వెలకొన్నాయి.

మూడవ ప్రణాళిక పథకాలు ఏవిధంగా అమలు జరిగినవో, జరుగుతున్నవో తెలిసే విధంగా విషయాలు ఈ వేళాకరుకు ప్లానింగ్‌కమిషన్‌కు అందుతాయని అనుకొంటున్నారు. అటుపైన ప్రణాళికలో ఇదివరకు ఏర్పరుచుకొన్న లక్ష్యాలలో అవసరమైన సర్దుబాట్లగురించి తర్వాత జరుగుతాయి.

భారత పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందం

త్వరలో మంతనాలు

కరాచీ, జూలై 10 భారతదేశంతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని వ్రాసుకోడాన్ని గురించి త్వరలో ఉభయదేశాలకుభయ మంతనాలు ప్రారంభం కానున్నవని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి వహీ యుజ్జమాన్ గురువారి పేర్కొన్నారు.

ఈ మంతనాలు కార్యదర్శుల స్థాయిలో జరుగుతాయని చెప్పారు.

ఈ సందర్భంలో మీకు ఫిర్యాదేమైనా అవకాశం ఏమన్నావున్నదా అని అడగ్గా, అంతా ఆ కార్యదర్శులస్థాయి మంతనాల ఫలితాల మీద ఆధారపడి వుంటుందని ఆయన చెప్పారు.

పోర్చుగల్ వలసలు: దా॥ఆఫ్రికా జాతిసమస్య

భద్రతామండలిలో చర్చకు ఆఫ్రికారాజ్యాల నిర్ణయం

సమితి కార్యాలయం (న్యూయార్కు), జూలై 10. ఆఫ్రికాలోని పోర్చుగీసు వలస రాజ్యాలను గురించి, దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానంగురించి చర్చించటానికి సాధ్యమైనంతత్వరలో భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులు నేడు నిశ్చయించారని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

ఈ సమస్యకు సంబంధించిన వివరాలను సిద్ధంచేయడానికి భద్రతామండలి అధ్యక్షుడు, శ్రీ ఎం. అహ్మద్ బెన్‌హిమా (మొరాక్కో) కు వ్రాయబోయే ఉత్తరంగురించి ఎప్పుడానికి రావటానికి వీరు అంతరంగిక సమావేశాన్ని జరిపారు.

సమావేశాన్ని అచ్చితంగా ఏ తేదీన జరిపేది అధ్యక్షుడు ఇతరమండలి సభ్యులతో సంప్రతిస్తారు. బహుశా సమావేశం జూలై 18 న జరగవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెల్పారు.

సమావేశం ఏర్పాటుకావాలని ఎందుకు కోరుతున్నారో వివరంగా తెల్పే విజ్ఞప్తిపత్రానికి చేయనున్న సవరణలను గూర్చి పరిశీలించటానికి 10 మంది సభ్యుల కార్యవర్గం రేపు సమావేశమవుతోంది.

ఈ సమస్యను భద్రతామండలి ముందుకు తేవటంలో ప్రపంచ ప్రజాభిప్రాయానికీ, సమితిసభ్యులలో అత్యధిక సంఖ్యాకులకోర్కెకు విరుద్ధంగా అవలంబిస్తున్న వైఖరిని బైటికొచ్చి చాటవలసిందిగా పోర్చుగల్, దక్షిణాఫ్రికా సహాయరాజ్యాలకు సవాలు వివరగలదని ఆశిస్తున్నారని ఒక ఆఫ్రికన్ రాష్ట్రప్రతినిధి తెల్పారు.

వ్యాపారం బంద్

భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 10: భారత, దక్షిణాఫ్రికా వ్యాపారంపై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను కఠినం చేయటానికి భారతప్రభుత్వం నిశ్చయించుకున్నట్టు తెలుస్తున్నది. దక్షిణాఫ్రికా వర్ణ వివక్షణ విధానాన్ని కొనసాగిస్తున్నదని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ చర్యను తీసుకోదలచింది.

దక్షిణాఫ్రికా విధానానికి విరుద్ధంగా భారత్ 1946 లోనే ఆదేశంతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నది. ఇటీవలి సంవత్సరాలలో ఈ రెండు దేశాలమధ్య ఇంచుమించు వ్యాపారమే జరగటంలేదు. ఇప్పుడింక చివ్వమినహాయింపులు కూడా లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేయదలచిందని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం ఈ విషయాన్ని సమితికి తెలియజేసింది.

చరిత్రలో ఒక అధ్యాయం:

★★స్టాలిన్ నాడు - నేడు★★

(నిన్నటి తరువాయి)

శ్రీ వాల్టర్ లాప్యూయార్

అనుకి, పాత బోల్షెవిక్కులకు తాళపమ్యం కొదవనేటంతమక్కువగాలేదు. ఇతరవిషయాలలో పరిపాలనా విషయంలోకూడా అతను ప్రత్యేకత చెందినవాడు. కాని, మేధాని అయిన వాడు అధికారంలో ఉన్నకాలం ఉండ లేకపోవడమే. ఒకరుదురుకు సమయాలలో అపరిశ్రిత సమస్యడుగా ఉంటూడు. అనేక విషయాలు ఆలోచించవలసి ఉంటుంది. అనేక పరిస్థితులను పరిగణించవలసి ఉంటుంది. స్టాలిన్‌ది మధ్యమదని సమస్యు. చిన్నతనంలోనే అతను కొన్ని ప్రాథమిక సత్యాలను తెలుసుకున్నాడు. వాటిని పెంచి ఆలోచించడు. ఆయన ప్రత్యర్థులంటే అతనికి అసహనాగా తెలియు. అధికారానికి ఏదైనా వస్తుతుంది. మీగతా దంతా పట్టి పాస్కు అని ఆయన అభిప్రాయం.

పార్టీలోని దళం అంతా పెద్దఅయ్యింది. భారీ పరిశ్రమలవల్ల, ప్రతిభావంతం లేదు అని ఆయన నమ్మకం. ఆయనకు కొన్ని విషయాలు తెలియకపోవడమే పీలుగా పరిణమించింది. కార్యనిర్వాహకులు తోడ్పడింది. తరువు పని నిర్ణయాలు చేశామనేది ఆయన వెనుకటి ఛాధించేది కాదు. ఎందుకంటే ఆ తప్పుకు శిక్ష అనుభవించేవారు వేరుగా ఉండేవారు.

హిట్లర్, స్టాలిన్ ఇద్దరూ కూడా తమ దేశాలకు తాము చేసిన పనులు దగుకొనేవారు. ఇదం అంటే అనుమానాలు, తనపరిధిని ఇద్దరికీ సమానం. న్యాయం, సత్యం అన్న వాటి మీద వారి అభిప్రాయాలలో ఏ ఒక్కరికీ మనం ఫిర్యాదుకోవడం ఇష్టం. హిట్లరు అదుగూగా మాట్లాడేవాడు. తన విషయాలు ప్రవక్తి వచ్చినప్పుడల్లా పేలవమైన ఉండేవాడు. కాని, స్టాలిన్‌ను గురించిన అభిప్రాయ, అనేక కారణాలలో అతనిని విషయాలు సుబుద్ధి, సత్యవంతుడని, ప్రజాశ్రేయస్సు ప్రాణప్రదమని వర్ణిస్తూ ఉండేవారు. తాను చాలా దయార్ద్ర హృదయుడని హిట్లరు అనుకునేవాడు. అధికారపిపాసి ప్రకారం స్టాలిన్ పార్టీ శత్రువుల పట్ల నిర్దయుడు. మీగతా అందరినట్లు దయావిధి. హిట్లరు ఏ నందు పోరు శిక్షా విధులు తెల్పి పెట్టవచ్చు. ఈ అనేక సమస్యల సరిగా పుష్కలమైతే ప్రజలలో ఒక విధమైన తృప్తి నెమ్మది ఉంటాయి. ఈ వాతావరణం నియంతృత్వాలకు సరిపడదు. విద్యావేత్తలకు సంబంధించిన వర్తిడి తగ్గి, మరుక్షణం రాజకీయమైన స్వేచ్ఛాపాలన తలెత్తుతుంది. అని ఆ చరిత్రకారుడు అన్నాడు.

ఆయనకూడా అనకపోయినా అనేమాట అలా వుంచి ఎలాగిస్తే, సాంఘికంగా జర్మను ప్రజలందరు కనిన హిట్లరు ముగ్ధులన్న, రష్యన్ ప్రజలందరూ స్టాలిన్‌ను దేవుడన్న. మేధావుల విషయంలో కూడా అలాగేజరిగింది. హిట్లర్ పాలనలో జర్మనీ మేధావులు, స్టాలిన్ పాలనలో రష్యన్ మేధావులు స్థితి సరిపోలుస్తూ అజాక్ డిస్టెర్ తన స్టాలిన్ జీవిత చరిత్రను పూర్తి చేశాడు. హిట్లరు జర్మను సంస్కృతిని నాశనం చేశాడన్నారు. స్టాలిన్ జాతి సంతతిని మ్రూలుకునంపి, రష్యా మేధా సంపత్తికి బ్రహ్మాండమైన ప్రోత్సాహం మిచ్చాడన్నారు. "జర్మనీలో జాతి స్వచ్ఛత పేరుతో డాక్టర్లను ప్రత్యేక నిపుణులుగా తయారు చేశారు: "కత్తి రక్తం ఉన్నవారిని హత్యాకారులుగా చేశారు." యూదు జాతివారు దేశం వదలి వెళ్ళిపోవడంవల్ల, జర్మను వైద్య నైపుణ్యం దెబ్బ తిన్నది. అనేక వందల మంది జర్మను వైద్యులు ఊహించరాని అమానుష కార్యాలను చేశారు. అయినప్పటికీ జర్మన్ డాక్టరులు కూడా ఇప్పుడిప్పుడు ఒప్పుకోవడం మొదలుపెట్టారు) 1941 వసంత కాలంలో వాజీదండయాత్ర రాగలదని ప్రపంచ మంతటికీ తెలిసినా, తాను దానిని తిరస్కరించి తగిన సైనిక సన్నాహం చేయకపోవడం ఇవన్నీ ఆయన నడుపును తగ్గించే తూకపు రాళ్ళు. అతని తప్పులన్నీ కలిసి కూడితే, రాగల దానికంతా మూడగలిగిన కాలజ్ఞుడని ఆయనను గురించి చెప్పే పురాణం పట్టి పురాణమని తేలుతుంది. జర్మనీతో చేసిన యుద్ధంలో మొదట వచ్చిన అవజయాలు రావలసినవి కావని ఇప్పుడు సోవియట్ రచయితలు అందరూ చెబుతున్నారు. ఏమైనా రష్యా డెన్మార్కు, హాలెండువంటి చిన్న దేశం కాదుగదా! అందుకని మెరుపు యుద్ధం రష్యామీద పని చేయదు. అంత సమర్థనీయం కానటువంటి జారు చక్రవర్తుల కాలంలో కూడా రష్యా సైనికంగా పెద్ద శక్తివంతమైన దేశంగా పరిగణింపబడింది. తనకు అతి విశాలమైన భూభాగమున్నది. అసంఖ్యాకమైన సైనిక దళాలు ఉన్నవి. ఇవి రష్యాకు ప్రవృతి ప్రసాదించిన శక్తులు, వీటివల్ల వారి సైన్యాలు, హిట్లరును మించిన సైనిక నిపుణులను ఓడించాయి. అయినప్పుడు స్టాలిన్‌ను వీటంమీద ఉంచడానికి ఇంత "బలి" ఇవ్వడం కమ్యూనిస్టులకు అవసరమా అన్న ప్రశ్న ఈమధ్య చర్చకు వచ్చింది. "ఇప్పట్లో ఇది అవసరం" అని అదికాలంనుంచి ప్రతినియంత చెబుతూ ఉండడం పరిపాటి. శీఘ్ర పారిశ్రామిక అభివృద్ధికి వేతనాలు తొక్కిపట్టడం, నిత్య జీవితావసర వస్తువుల ఉత్పత్తి పెరగనీయక పోవడం, ఖర్చు అవేది లెక్క చేయకుండా జీవితావసరాలకు పనికిరాని వస్తువుల ఉత్పత్తికి వ్యయపరచడం మొదలైనవి ఆర్థిక దృష్టితో చేసినవికాక కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం చేయడం జరిగింది. ఇలాంటిది నియంతృత్వంలోనే సాధ్యం. తమధ్య ఒక ఆర్థిక చరిత్రకారుడు చెప్పినట్టు ఈ పద్ధతి ప్రభుత్వానికి సాంఘికంగా పని కల్పిస్తుంది. అధికారం చలాయించడానికి అవకాశం ఇస్తుంది. "నిత్యకృత్యంలో కావలసిన వస్తువుల వాడక ప్రమాణాన్ని శీఘ్రంగా పెంచేటటువంటి విధానం త్వరలో రాజకీయ కష్టాలను తొలగించవచ్చు. అయితే పాపు నవి. అప్పటికి పారిశ్రామికంగా ముందుకు పోవడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అప్పుడు ఎవ్వరి నాయకత్వం ఉన్నా అభివృద్ధి సాగిపోయేది. అభివృద్ధి ఎంత వేగంగా ఒరుగుతుంది అన్నది తప్ప వేరేమీ లేదు. సంచార వర్గ ప్రణాళికలు స్టాలిన్ సృష్టి కాదు. రష్యా పాలన కనక స్టాలిన్ అంతటి క్రూరులు చేతుల్లో లేకపోయినట్టయితే, పారిశ్రామికోత్పత్తి 1928—40 లో రెట్టింపు లేకపోతే మరి రెట్టింపు మాత్రమే అయిఉండవచ్చు.. అయితే గత యుద్ధంలో జర్మనీని ఇంతగా ప్రతిఘటించలేకపోయేవా రనేది అంగీకరించడానికి వీలులేదు. తూకంవేస్తే స్టాలిన్ చేసిన పొరపాట్లు, తప్పులు ఎక్కువని తేలుతుంది. అవకతవక పద్ధతులవల్ల పరిశ్రమ లను గాడి తప్పించడం, ఉన్నత సైన్యాధికారులు విచ్ఛేదనంవల్ల సైన్యాన్ని బలహీన పరచడం, బలవంతంగా సామూదదాయక వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడంవల్ల జనంలో అసంతృప్తి రావడం, (ఇది తప్పు అని సోవియట్ రచయితలు కూడా ఇప్పుడిప్పుడు ఒప్పుకోవడం మొదలుపెట్టారు) 1941 వసంత కాలంలో వాజీదండయాత్ర రాగలదని ప్రపంచ మంతటికీ తెలిసినా, తాను దానిని తిరస్కరించి తగిన సైనిక సన్నాహం చేయకపోవడం ఇవన్నీ ఆయన నడుపును తగ్గించే తూకపు రాళ్ళు. అతని తప్పులన్నీ కలిసి కూడితే, రాగల దానికంతా మూడగలిగిన కాలజ్ఞుడని ఆయనను గురించి చెప్పే పురాణం పట్టి పురాణమని తేలుతుంది. జర్మనీతో చేసిన యుద్ధంలో మొదట వచ్చిన అవజయాలు రావలసినవి కావని ఇప్పుడు సోవియట్ రచయితలు అందరూ చెబుతున్నారు. ఏమైనా రష్యా డెన్మార్కు, హాలెండువంటి చిన్న దేశం కాదుగదా! అందుకని మెరుపు యుద్ధం రష్యామీద పని చేయదు. అంత సమర్థనీయం కానటువంటి జారు చక్రవర్తుల కాలంలో కూడా రష్యా సైనికంగా పెద్ద శక్తివంతమైన దేశంగా పరిగణింపబడింది. తనకు అతి విశాలమైన భూభాగమున్నది. అసంఖ్యాకమైన సైనిక దళాలు ఉన్నవి. ఇవి రష్యాకు ప్రవృతి ప్రసాదించిన శక్తులు, వీటివల్ల వారి సైన్యాలు, హిట్లరును మించిన సైనిక నిపుణులను ఓడించాయి. అయినప్పుడు స్టాలిన్‌ను వీటంమీద ఉంచడానికి ఇంత "బలి" ఇవ్వడం కమ్యూనిస్టులకు అవసరమా అన్న ప్రశ్న ఈమధ్య చర్చకు వచ్చింది. "ఇప్పట్లో ఇది అవసరం" అని అదికాలంనుంచి ప్రతినియంత చెబుతూ ఉండడం పరిపాటి. శీఘ్ర పారిశ్రామిక అభివృద్ధికి వేతనాలు తొక్కిపట్టడం, నిత్య జీవితావసర వస్తువుల ఉత్పత్తి పెరగనీయక పోవడం, ఖర్చు అవేది లెక్క చేయకుండా జీవితావసరాలకు పనికిరాని వస్తువుల ఉత్పత్తికి వ్యయపరచడం మొదలైనవి ఆర్థిక దృష్టితో చేసినవికాక కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం చేయడం జరిగింది. ఇలాంటిది నియంతృత్వంలోనే సాధ్యం. తమధ్య ఒక ఆర్థిక చరిత్రకారుడు చెప్పినట్టు ఈ పద్ధతి ప్రభుత్వానికి సాంఘికంగా పని కల్పిస్తుంది. అధికారం చలాయించడానికి అవకాశం ఇస్తుంది. "నిత్యకృత్యంలో కావలసిన వస్తువుల వాడక ప్రమాణాన్ని శీఘ్రంగా పెంచేటటువంటి విధానం త్వరలో రాజకీయ కష్టాలను తొలగించవచ్చు. అయితే పాపు నవి. అప్పటికి పారిశ్రామికంగా ముందుకు పోవడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అప్పుడు ఎవ్వరి నాయకత్వం ఉన్నా అభివృద్ధి సాగిపోయేది. అభివృద్ధి ఎంత వేగంగా ఒరుగుతుంది అన్నది తప్ప వేరేమీ లేదు. సంచార వర్గ ప్రణాళికలు స్టాలిన్ సృష్టి కాదు. రష్యా పాలన కనక స్టాలిన్ అంతటి క్రూరులు చేతుల్లో లేకపోయినట్టయితే, పారిశ్రామికోత్పత్తి 1928—40 లో రెట్టింపు లే

ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాలు :

ఎన్నికోద్యోగులపై తగాదా జిల్లాలకు మార్పు

అధికారవర్గం కొత్తఎత్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోనివర్గ తగాదాలు ఇప్పుడు ప్రాథమిక సభ్యత్వం, క్రియాశీలక సభ్యత్వం పైకి జిల్లా ఎన్నికోద్యోగుల పైకి మళ్లినవి. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగి వ్యవహారంలో శ్రీ జాదవ్‌ను తొలగించాలనే అధికార వర్గ యత్నం విఫలమైనందున ఇక జిల్లా ఎన్నికోద్యోగుల మార్పించే యత్నంలో అధికారవర్గం కృషి చేస్తున్నారు. ఎన్నికల ప్రారంభానికి మూడు వారాలు వ్యవధి లభించిందని, ఈలోపల పరిశీలకుడు వచ్చే సంగతి జిల్లా ఎన్నికోద్యోగుల సంగతి తేల్చుకు నేందుకు తమకు వ్యవధి చిక్కిందని అధికార వర్గం వారు చెపుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ తుపీదాస్ జాదవ్‌పై మరో పరిశీకుడిని అఖిలభారత కాంగ్రెసువారు నియమించడం సాధ్యం గాదని, జిల్లా ఎన్నికోద్యోగుల మార్పు కూడా జరిగే పని గాదని ప్రత్యర్థివర్గ నాయకులు ఉద్ఘాటిస్తున్నారు. ఇటీవ వ్యవహారాల పరిశీలకుడు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారే పరిశీలకుడు అని అధికారవర్గంవారే అంగీకరిస్తున్నారని, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగిని మార్చాలనే వారి కృషి విఫలమయినదిగనుక ఇక జిల్లా ఎన్నికోద్యోగుల మార్పిస్తామనే నినాదాన్ని అధికారవర్గం ప్రారంభించిందని ప్రత్యర్థివర్గంవారు చెపుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ నలగామవల్లె చెంగల్వరాయనాయుడు అధ్యక్షతన సభ్యత్వ పరిశీలకసంఘంవారు నిన్న రాత్రి 7½ గంటల దాకా కూర్చుని తగాదాలున్న 9 జిల్లాలలో ప్రాథమిక సభ్యత్వం, క్రియాశీలక సభ్యత్వం, వివాదాలను పరిశీలించారు. కర్నూలు జిల్లాలో అధికారవర్గానికి చెందిన దాదాపు 30 వేల సభ్యత్వాన్ని సరిగా డబ్బు సభ్యత్వం లేదని తడసు ఆ విషకాలంలో అందలేదని జిల్లా కాంగ్రెసు నిరాకరించింది. అధికారవర్గ ప్రతినిధులు ప్రదేశ్ కాంగ్రెసుకు ఆ జాబితాలు, డబ్బు ఇచ్చి మంటున్నారు. అదేవిధంగా అధికారవర్గంలోనే ఒక వర్గం మహబూబ్‌నగరు జిల్లా కాంగ్రెసులోవుండి, అధికార వర్గానికి చెందిన మరొక వర్గం జాబితా దాదాపు 30 వేలు చెల్లరాదని తిరస్కరించింది. క్రియాశీలక సభ్యత్వం గూడా సరిగా లేదని త్రోసివేసినది. కృష్ణా జిల్లాకు చెందిన సభ్యత్వం కూడా సరిగా లేదని శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు పరిశీలక సంఘానికి విన్నవించుకున్నారు.

ధూళిపేటలో వేయిమందిదాకా సభ్యత్వం సరిగా లేదని ఒక వర్గం ఉందని మరొకవర్గం నిన్న చెప్పుకున్నారు. వీటి సంగతి ఇంకా పరిశీలించాలనే దృష్టితో 19 తేదీకి ఈ సభ్యత్వ పరిశీలక సంఘం వాయిదా వేసింది. ఈ సంఘర్షణ 20 నుంచే ఆప్పీళ్లలోకి మారుతుంది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ జాదవ్, అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, కార్యదర్శులు శ్రీయుతులు పెమ్మరాజు వెంకట్రావు, జె. చొక్కారావు, ఉపాధ్యక్షులు శ్రీ యన్. పి. చెంగల్వరాయనాయుడు, ప్రభుతులతో సమాలోచనలు చేసి, నిర్ణయించారు. జిల్లా ఎన్నికోద్యోగులను ఆ యా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల ద్వారా వచ్చిన వారిని నియమించాలని తాము చెప్పిన దానిని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ మన్నిస్తాడనే ఆశను అధికారవర్గం చెల్లడించగా, తమకు సంబంధించినంత వరకు జిల్లా ఎన్నికోద్యోగుల మార్పు అనే ప్రశ్న లేదని అనివార్య కారణాలవల్ల ఎవరయినా రాకపోయినా, ఎవరిని జిల్లా ఎన్నికోద్యోగిగా వేయాలో తాము జాగ్రత్తపడే ఉన్నామని శ్రీ జాదవ్ అన్నారు. ఈ విషయమై ఎవరూ వివాదం లేవదీయడం సమంజసం గాదన్నారు.

సభ్యత్వ పరిశీలన పూర్తి అయ్యేనాటికి తిరిగి వస్తామని చెప్పి శ్రీ జాదవ్ నిన్న రాత్రి షోలాపూర్ వెళ్ళారు. సభ్యత్వ పరిశీలక సంఘ అధ్యక్షులు శ్రీ చెంగల్వరాయనాయుడు చిత్తూరు వెళ్ళారు.

అడ్వర్టయిజింగ్ క్లబ్ కార్యవర్గము

మద్రాసు, జూలై 10: మద్రాసు అడ్వర్టయిజింగ్ క్లబ్ సప్తమ వార్షిక సర్వసభ్య సమావేశం మొన్న జరిగింది. 1963-64 సంవత్సరానికి క్రింది వారితో కార్యవర్గము ఎన్నుకోబడినది. శ్రీయుతులు యన్. రాధాకృష్ణ (అధ్యక్షులు), వి. ఆర్. అరుణాచలం (ఉపాధ్యక్షులు), కె. యస్. కృష్ణమూర్తి, టి. యస్. రామనాథయ్య (సంయుక్త కార్యదర్శులు), జి. డి. రాజు (కోశాధికారి), పి. యస్. శ్రీనివాస్, టి. దురై రాజన్, యస్. అభిరామన్, వి. వైద్యనాథన్, బి. యస్. అయ్యర్, వి. ఆర్. శ్రీనివాసన్, ఆర్. సత్యమూర్తి, వి. కె. నరసింహన్, ఆర్. కె. స్వామి (సభ్యులు).

ఫ్లాష్ ప్రచురణల కేసులో ప్రశ్న

హైదరాబాద్, జులై 10: జర్నలిజం అంటే ఏమిటి? బహిరంగ లేఖలు అశ్లీల రచనలు వ్రాసేవారిని జర్నలిస్టులనవచ్చునా?

నిన్న ఆరవనగర మాజిస్ట్రేటుకోర్టులో ఫ్లాష్ పబ్లికేషన్సు కేసులో క్రాసువిస్తలో శ్రీ ఇ. పద్మనాభంకు ఈ ప్రశ్నలు వేయబడ్డాయి.

తాను స్వేచ్ఛారచయితనని, బహిరంగ లేఖలు వ్రాయడానికి పూర్తి ము వ్రస్తులను నిద్రామంత్రిగారున్ను శ్రీ వి. జి. రాజుగారి సోషలిస్టు పార్టీ తెలుగు పత్రికకు వ్రాసేవాడినని శ్రీ పద్మనాభం తెలియజేశారు.

'ఆంధ్రప్రదేశ్ లేదా ఆంధ్రా ప్రదేశ్' అనే నెం 10 ఫ్లాష్ ప్రచురణ సందర్భమున దేశరక్షణ నిబంధనల క్రింద శ్రీయుతులు పద్మనాభన్, అహ్మద్ మొహియుద్దీన్, వెంకటయ్యలపై నేరారోపణ జరిగింది.

ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ బి. రామచంద్రరావు మూడుగంటల సేపు శ్రీ పద్మనాభంను క్రాసువిస్తు చేశారు.

ప్రశ్నలకు శ్రీ పద్మనాభం ఇలా సమాధానమిచ్చాడు "నేను స్వేచ్ఛా రచయితను. స్వేచ్ఛా రచయితఅంటే అర్థంలేకుండా, లీగలుచిక్కులు గమనించకుండా వ్రాసేవాడని వాభావనకాదు. నా తికారచయిత లీగలు నిర్బంధాలకు అతీతుడు గాదు. ప్రచురణలో ఎక్కడా నేను ప్రాసిక్యూషన్‌లను ఖాతరుచేయలని చెప్పలేదు. ఫ్లాష్ నంబరు 10 లో ప్రాసిక్యూషన్‌కు పంపిద్దుడనవే తెలిపివున్నాను."

ప్రా. న్యా: మీ ప్రచురణలు అందుకు సంబంధించినవారి ప్రతిష్టకు హాని కలిగించవచ్చుననే విషయాన్ని గమనించారా?

శ్రీ పద్మనాభం: వాళ్ళకు చెప్పకోదగ ప్రతిష్ట లేదు. అందువలన ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదమే లేదు.

నిషిద్ధ ఫ్లాష్ ప్రచురణలో ప్రచురించిన విషయాలను ధృవపరుస్తూ "పిచ్చివాళ్ళకు కూడా వాళ్ళపిచ్చిలో ఒకవుద్దతి వుంటుంది" శ్రీ పద్మనాభం అన్నారు.

మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధి జూలై 9 న యినావరంలోని షిమూడా ఫ్లాస్కుల ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీ డైరెక్టరు శ్రీ ఎ. పి. జమాల్ గవర్నరుకు ఫ్యాక్టరీలోని సామగ్రి ఉత్పత్తి వివరాలు తెలిపారు.

శిశువు గుండెలో కీలకాల అమెరిక

అమెరికా వైద్యుల విజయం

న్యూయార్కు, జూన్ 9: 11 నెలల బాలిక తెరిసా మజారీకి గుండెలో చిన్న కీలకాలుపెట్టి జయప్రదంగా శస్త్ర చికిత్స జరిపారు. శిశువు శరీరంలో మానవ హృత్కోశంలో ఇంతటి చిన్న కీలకాలను ప్రవేశపెట్టటం ఇదే మొదటిసారి.

కీలకంయొక్క రంధ్రం వ్యాసం అర అంగుళంకన్నా, తక్కువగా ఉన్నది. తెరిసా లా నన్నని కీలకంతో పుట్టింది. అందులో మంచి రక్తం ప్రవహించి మెదడును చేరుకోలేక పోవటంతో తెరిసా తరచు తెలివిని కోల్పోతూ ఉండేది.

నిశ్శబ్దంగా ఉన్న గదిలో తెరిసా శరీరంలో కీలకం తెరుచుకునేటప్పుడు మూసుకనేటప్పుడు చేసే చిన్న చప్పుడు తనకు వినబడినదని తెరిసా తల్లి చెప్పారు.

శస్త్ర చికిత్స న్యూయార్కు మాంటిఫియరి ఆస్పత్రిలో జూన్ 18 వ తేదీన మూడు గంటల సేపు జరిగింది.

తెరిసా నిన్న ఆస్పత్రిని వదిలి వెళ్ళింది.

తపాలా సిబ్బందికి నిర్బంధ జీవిత భీమా

ప్రభుత్వాదేశానికై నెల్లూరుడివిజన్ తపాలా శాఖోద్యోగుల యూనియన్ సభలో విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 9: అఖిలభారత తపాలా సిబ్బంది (పోస్టుమెన్, 4 వ తరగతి ఉద్యోగుం) యూనియన్ నెల్లూరు శాఖ అర్థవార్షిక సమావేశము మొన్న ఇక్కడ పెద్ద పోస్టాఫీసు ఆవరణలో శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగినది. యూనియన్ నెల్లూరు విభాగం అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి అస్వస్థులుగా వున్నందున సమావేశానికి రాలేకపోయారు.

ఉదయం జరిగిన సమావేశంలో 1963-64 సంవత్సరానికి క్రిందివారితో కార్యవర్గము ఎన్నుకోబడినది శ్రీయుతులు ఆనెం సంజీవ రెడ్డి (అధ్యక్షుడు). ఎన్. చంద్రశేఖర రెడ్డి, పి. శంకరయ్య, ఎ. నారాయణ, టి. వెంకటరయ్య (ఉపాధ్యక్షులు), పి. వి. సుబ్బయ్య (కార్యదర్శి), ఆర్. దశరథ రామయ్య (ఉప కార్యదర్శి); కోశాధికారి గుడూరు సహాయకార్యదర్శులు, సహాయ కోశాధికారి, 5 మంది ఆర్గనైజింగ్ కార్యదర్శులు, 15 మంది కార్యవర్గ సభ్యులు, గుడూరు రాష్ట్ర కౌన్సిలర్లు, యూనియన్ కార్యదర్శితో సహా 5 మంది సర్కిల్ ప్రతినిధులు, ఆడిటర్ ఎన్నుకోబడినారు ఆతరువాత జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, తపాలా సిబ్బందికి గృహ నిర్మాణ పథకం అవశ్యకతను నొక్కివక్కాణించారు. ప్రభుత్వ వంటి యూనియన్ సిబ్బంది విశ్వాసపాత్రంగా వుండాలనీ, తమవిధులను శక్తివంచనలేకుండా నిర్వహించాలని, జిల్లా పరిషత్ తన సిబ్బందికిగాను నిల్వచేసిన చౌకరకం ఖాదీగుడ్డను జిల్లాలోని పోస్టల్ సహకార సంఘాలద్వారా తపాలా సిబ్బంది చౌకధరలకు పొందవచ్చునని శ్రీ చంద్రశేఖరరెడ్డి చెప్పారు

కావలి పోస్టుమాస్టరు శ్రీ ఎస్. మహాదేవయ్య అధ్యక్షతన తిరిగి సాయంత్రం సమావేశము జరిగినది. పోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ బి. వెంకటాచలం ప్రారంభోపన్యాసమిస్తూ, గత 5 ఏండుగా తపాలాశాఖలోని లోయర్‌గ్రేడ్ సిబ్బంది పరీక్షలను ప్రభుత్వం తప్పనిసరిచేయడంకు నిరసనను వెల్లడించారు. ఉపాధ్యక్షుడు శ్రీ పి. శంకరయ్య మాట్లాడుతూ పోస్టుమన్‌కు; 4 వ తరగతి ఉద్యోగులకు నిర్బంధ జీవిత భీమాపథకమును అమలు జరపేట్లుగా ప్రభుత్వము ఆదేశించేటు గా చూడవలసిందని నెల్లూరు పోస్టాఫీసుల సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు సి. వి. సుబ్బయ్య (కార్యదర్శి) ఎన్. జయరామారావు, రాజశేఖరరావూరుల్లు మాట్లాడుతూ యూనియన్ సభ్యులలో ఐక్యతావశ్యకతను నొక్కివక్కాణించారు. సభాధ్యక్షుడు శ్రీ ఎస్. మాధవయ్య మాట్లాడుతూ ప్రభుత్వము వారి పోస్టాఫీసులను ప్రారంభిస్తూ; వారికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ, కుర్చీలు వగైరా ఫర్నిచర్ సమకూర్చడంలేదని నిరసించారు. శ్రీ ఆర్. దొరైస్వామిరెడ్డి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి

1962-63 లో 32 వేల టన్నులు అధికం

హైదరాబాద్, జులై 10 సింగరేణి బొగ్గుగనుల్లో ఉత్పత్తి 1962-63 లో ఆ క్రితము సంవత్సరముకంటె 32186 టన్నులు అధికముగా 32,32,176 టన్నులు అయింది. 1963మార్చిలో 2,72,225.9 టన్నులు ఉత్పత్తిఅయింది. ఆక్రితము సంవత్సరం ఇదేసమయంలో ఉత్పత్తి 2,28,403 టన్నులుగా వుంది.

వెంటనే శాసనసభ సమావేశం

శ్రీ వావిలాల అభ్యర్థన

హైదరాబాద్, జులై 10: [illegible] సమస్యలు పరిష్కరించుటకు వీలుగా వెంటనే శాసనసభను సమావేశపరచవలసి శాసనకర్తలు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు కోరారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జీతాలపెంపు, నిత్యావసర ధరలు విపరీతముగా పెరగడము, కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపుగూర్చి అసంతృప్తి పరిస్థితి, పోలీసు ప్రాజెక్టులకు అనుమతి నివ్వక పోవడము, పంచదారు, బెల్లం, కిరసనాయిలు బ్లాక్ మార్కెటింగ్ పంచదార, బెల్లంపై కేంద్రంచే కంట్రోలు ఎత్తివేయడము తదితర సమస్యలుగా శ్రీ వావిలాల ఉదహరించారు.

ప్రజలకు సంబంధించిన సమస్యలపై సమష్టి చర్యకు వీలుగా దేశములోని ప్రతిపక్షాలమధ్య 'ఆచరణ సాధ్యమైన సర్దుబాటు' పుండాలంటూ సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా చేసిన సూచనను శ్రీ వావిలాల సమర్థించారు.

బస్సుచార్జీలు హెచ్చింపును నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ బ్రహ్మయ్య ప్రసంగంపై వావిలాల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 9: ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ఆయనను "ద్రావిడప్రదేశ్ సమైక్య సంధాతగా అభివర్ణించి వుండటాన్ని శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిరసించారు.

శ్రీ వావిల ఇట్లా అన్నారు: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఈ ప్రసంగం జాతీయ ఐక్యతా సాధనకు సంబంధించిన వ్యవహారానికి పూర్తిగా విరుద్ధంగా వుంది. జాతరాహాను దాటిఅత్యులను నిదర్శనీయదిగా వుంది. ఇది జాతి ఐక్యతకు ప్రమాదం తెచ్చిపెట్టే విషయం. మద్రాసు, మైసూరు కేరళ ముఖ్యమంత్రులను గూడా ఇందుకోసం శ్రీ సంజీవ రెడ్డి కట్టుకథ వున్నట్లు శ్రీ బ్రహ్మయ్య ఆనడ ఆశ్చర్యకరంగా వుంది. ఆయన ఈ ప్రసంగం నిజంగా అట్లా అనుకొని చేసిందే అయితే, అందులో విస్మయాలను ప్రమాదకరమైన నిరసనాలను బ్రహ్మయ్యగారు గుర్తించి వున్నారా అని అనుకోవలసి వస్తున్నది బ్రహ్మయ్యగారు అటువంటి మాటలు మాట్లాడరు. ముఖ్యమంత్రిని కొండకు ఎత్తవచ్చుగాని, అందుకోసం ఇట్టి ప్రసంగాలు అనవసరం. అవి జాతి సమైక్యతకు అనుకూలమైనవి కావు"

హైదరాబాద్ కెమికల్స్‌లో కార్మిక సమ్మె

హైదరాబాద్, జూలై 10: హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ (అజామాబాద్)కు చెందిన 150 మంది కార్మికులు జూలై నుండి బైఠాయింపుసమ్మె చేస్తున్నారు.

పూరి జీతముతో 10 రోజుల కాజుయల్ శెలవు, 7 రోజుల అనారోగ్య శెలవులను 6 వెలలనుండి నిలిపివేసినందున సమ్మె జరుగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ లేబర్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణ రెడ్డి చెప్పారు.

రాజధాని వార్తలు

సహకార సంఘాల నిర్వహణ

కేంద్ర ఉపమంత్రి మిశ్రా సూచనలు

హైదరాబాద్, జులై 10: కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. మిశ్రా [illegible] పుద్యమంనుండి అధికార అత్యాశను [illegible] చాలని సూచించారు.

హైదరాబాద్ సహకార కళాశాల పదవీ పట్టాల సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘాల పాలకవర్గాలనుండి ప్రభుత్వ ప్రతినిధులను ఉపసంహరించవలసిన సమయం వచ్చిందని శ్రీ మిశ్రా చెప్పారు. నేడు సహకార సంఘాలలో ప్రభుత్వ సూపర్‌వైజర్ల పాత్ర అరిష్టముగా వుందని ఆయన అన్నారు.

"గత దశాబ్దములో సహకార పుద్యమం ఎంతో వృద్ధి అయింది. అయితే ఈ అభివృద్ధి అన్నిరాష్ట్రాలలో సమంగాలేదు. ప్రణాళికకు అతీతముగా అడుకొని చెమకబడిన రాష్ట్రాలను ఆదుకొనుటకు కేంద్రము చేయవలసిన సహాయం అంతా చేస్తోంది. ధరలనియంత్రణలో పుష్కలత దార్లు వాడకమందార్ల మధ్య సర్దుబాటు సహకార పుద్యమం వ్యాప్తిద్వారా మాత్రమే తొలగించటం సాధ్యం" అని శ్రీ మిశ్రా చెప్పారు.

ఆంధ్రలో ప్రణాళికా ప్రచారం

హైదరాబాద్, జులై 10: ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళిక ప్రచార పురోగతిని పరిశీలించడానికిగాను రాష్ట్రప్రభుత్వము నియమించిన పరిశీలకబృందము జులై 17 న ఇక్కడికి రానున్నారు,

శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ (అధ్యక్షుడు) శ్రీ ఎస్. యం. జోషీ, శ్రీ రధనాథ్ రత్, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ మోహన్ లాల్ చతుర్వేది, డాక్టర్ ఎ. ఆర్. బాజీ(కార్యదర్శి) ఈ బృందంలో వున్నారు.

వీరు మూడుజట్లుగా మారి ముఖ్యమైన కేంద్రాలను సందర్శిస్తారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం

జులై 22 న ప్రారంభం

[illegible] 10: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశము [illegible] ప్రారంభమవుతుంది.

'కామెట్' సంపాదకుని కేసులో మేజస్ట్రేటుతీర్పు

అప్పీలుకు అనుమతి: జామీనుపై విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10: హైదరాబాదులోని మెర్స్ (రేట్‌పేయర్స్ వారిని మోసం చేసిన నేరానికి 6 వ వల్లణ మేజస్ట్రేటు, శ్రీ బి. రామనారాయణ రెడ్డి ఇంగ్లీష్ వారపత్రిక 'కామెట్' ప్రచురణ కర్త, ముద్రాపకుడు, సంపాదకుడు అయిన శ్రీ ఎస్. శాస్త్రికి నిన్న 1 నెల కారాగార వాసం, రు 300 జరిమానా, జరిమానా చెల్లించలేని పక్షంలో మరొకనెల కారాగారవాస శిక్షను విధించారు.

బ్యాంకులో తనపేరిట ఖాతా లేదనే విషయం గురించి పున్నప్పటికీ శాస్త్రి హైదరాబాదునుండి బెంగుళూరుకు రూడు విమాన టిక్కెట్ల నిమిత్తం 26-11-1960 నాడు పైకంపంపేవారికి 261 లకు చెక్కు నిచ్చి మోసగించాడని ప్రాసిక్యూషన్ వాదం.

నిందితుడు జరిమానా చెల్లించే పక్షంలో అందులో రు 200 లు ఫిర్యాదికి చెందాలని మేజస్ట్రేటు తీర్పు నిచ్చారు.

నిందితుని వకీలు శ్రీ శంకర్రావు బిల్‌లికర్ నిందితుని జామీనుపై విడుదల చేయవలసిందిగా, అప్పీలు దాఖలు చేసుకోవటానికి శిక్షను నిలుపుదల చేయవలసిందిగా కోరారు.

నిందితుడు రు 500 లకు బాండు సమర్పించటంతో మరో అంత మొత్తానికి హామీ ఇచ్చినందుతో మేజస్ట్రేటు శిక్షను నిలుపుదల చేశారు.



విశాఖ ఉక్కు కర్మాగారం :

ముడిపదార్థాలదర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం పూనిక

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జులై 10: విశాఖపట్నంవద్ద ఉక్కు కర్మాగార స్థాపనకు ముందుగా అవసరములైన ఇనుప ఖనిజం, సున్నపు రాళ్ల గనులు, సమృద్ధిగా నీటి సరఫరా వసతులు జిల్లాలో లభ్యమవగలవేమో నన్న విషయమై దర్యాప్తు జరిపే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దాదాపు రు 90 వేలు మంజూరు చేసింది.

ఈ ఉక్కు కర్మాగారము ప్రభుత్వరంగంలో హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ అధ్వర్యాన నెలకొల్పబడుతుందని తెలుసు ంది.

పై దర్యాప్తుకై మంజూరుచేసిన మొత్తములో ఎక్కువభాగము — కర్మాగారానికి నీటి సప్లయి వసతుల పరిశీలన సాగించేదుకుగాను పబ్లిక్‌వర్క్స్ శాఖకు పోతుంది. ఇనుప ఖనిజం, సున్నపురాళ్ళగనుల అన్వేషణను గనులశాఖ నిర్వహిస్తుంది. నౌకల రాకపోకలకు వీలుగా వసతులు కల్పించేదుకుగాను బాలచెరువు సమీపంలోని వాగును పరిశీలించడం ముఖ్యమైనదిగా భావించబడుతున్నది.

ఉక్కు కర్మాగార స్థాపనకుగాను 42 చదరపుమైళ్ళ స్థలం ప్రాథమిక సర్వే ఈవరకే ప్రారంభించబడినది. బాలచెరువు వాగును పరిశీలించే పనిని సూపరింటెండింగ్ ఇంజనీరు (పరదల విభాగం) చేబట్టుతారు.

స్వర్ణకారుని భార్య సాహసం

వాగపూర్, జులై 10: నిన్న సాయంత్రం ఇక్కడ స్వర్ణకార ప్రదర్శకులకు పోలీసులకు జరిగిన ఘర్షణను పురస్కరించుకొని పోలీసులు రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ఇద్దరు స్వర్ణకారులను అరెస్టు చేశారు.

స్వర్ణకారుల ఊరేగింపు సందర్భంలో ఈ ఘర్షణ జరిగింది. ఇందులో 6 గురు పోలీసులకు దెబ్బలు తగిలాయి. ప్రదర్శకులు కలెక్టరుకు కలుసుకొని, తమ కష్టాలను స్వయంగా విన్నవించుకుందామనుకున్నారు పోలీసులు వారిని ఆపి చెయ్యివీయలేదు. కాని ఇన్స్పెక్టరు అరెస్టుఅయిన వారిలో ఒకరి భార్య ఎట్లాగో వందుచేసుకొని కలెక్టరు కార్యాలయంలో ప్రవేశించగల్గింది. ఆమె తన 5 సంవత్సరాల శిశువును గూడా వెంటబెట్టుకు పోయింది. తన భర కుతిగిన పునరావాసకార్యం కల్పించే దాకా అక్కడినుంచి కదలేది లేదని ఆమె కూర్చున్నది.

బ్రిటిష్ గయానా విభజన ఉద్యమం

జార్జిటౌన్, జులై 10: బ్రిటిష్ గయానాను, భారతీయ, నీగ్రో ప్రాంతాలుఆధారంగా విభజించడానికి ఉద్యమం ప్రారంభమైంది.

11 వారాలపాటు జరిగిన సమ్మె పరిష్కారమైనందున కార్మిక రంగంలో శాంతికి అవకాశమేర్పడింది కాని వివిధజాతుల మధ్య ఉద్రిక్తత మాత్రం తగ్గలేదు.

భారతీయుల అధిక సంఖ్యాకంగా వున్నందున నీగ్రోలకు వారివల్ల నమ్మిక వుండడంలేదు. ప్రధానమంత్రి జగన్ కమ్యూనిస్టు అభిమాని అయినందుల్ల కూడా నీగ్రోలలో నమ్మిక కొరవడుతున్నది.

వివిధ జాతులకు దేశం పంచి యివ్వాలని కోరుతూ రెండు రోజులగా జార్జిటౌన్ గోడలపై వివాదాలు వ్రాస్తున్నారు.

ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్‌యిల్ దేశ విభజన ఉద్యమంవల్ల కలవరం వ్యక్తపరిచారు.

సమ్మె పరిష్కారానికి తోడ్పడినందుకు ప్రభుత్వాన్ని స్థానిక కార్మిక నాయకులు చాలామంది వ్యతిరేకిస్తున్నారని, అందుకు పారిశ్రామిక కారణాలకంటె రాజకీయ కారణాలే హెచ్చుగా వున్నవని తెలుస్తున్నది.

వివిధ జాతులమధ్య సంఘర్షణలు గతవారం తీవ్రరూపం దాల్చినవి, సమ్మె పరిష్కారానికి సంబంధించిన ఒప్పందం వెల్లడికాగానే తిరిగి కలహాలు బయలుదేరినవి, కత్తులు, కర్రలతో దెబ్బలాటకు దిగిన భారతీయులపైన, నీగ్రోలపైన పోలీసులు కాల్పులు జరుపగా ఇద్దరు భారతీయులు మృతిచెందారు. 20 మంది నీగ్రోలు ఒక భారతీయుడు అరెస్టు గావించబడినారు.

డాక్టర్ జగన్ ఒకవక్షం రోజులలో పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేయబోతున్నారు. పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ (జగన్ పక్షం) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (ప్రతిపక్షం) మధ్య విభేదాల పరిష్కారానికి ఆరుగురితో ఒక సంఘం ఏర్పాటుచేసేందుకు డాక్టర్ జగన్ తన సంసిద్ధతను వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

లండన్, జూలై 10: బ్రెఫోర్డ్‌షైర్‌లో జరిగిన ప్రదర్శనలో నిన్న 79 మంది పోలీసులు అరెస్టయినారు. ఈప్రదర్శనలు గ్రీక్ రాజవంశీయులకు వ్యతిరేకంగా జరిగాయి.

చైనాతో వైరం రష్యా పెంచుకుంటున్నదట

హాంగ్‌కాంగ్, జులై 10: చైనా నేడు రష్యాపై కొత్త పద్ధతిలో వాగ్యుద్ధం ప్రారంభించింది.

చైనా, రష్యాలమధ్య సంబంధాలను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మరింత చెడగొట్టిందని నిందిస్తూ, చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం చేసిన ప్రకటనను పెకింగ్ వార్తా పత్రికలు నేడు ప్రచురించినవి.

చైనా—రష్యా బంధుత అమూల్యమైనదిగా, అతి ప్రధానమైనదిగా తాము పరిగణిస్తున్నామని, రష్యా కూడా ఈ బంధుతను అభిలషించాలని కేంద్ర సంఘం కోరింది.

పెకింగ్‌పై రష్యా చేసిన ఆరోపణలు అసమంజసమని త్రోసిపుచ్చి, సిద్ధాంతాలపై విభేదాలను ఇతర రంగాలకు కూడా వ్యాపింపజేయ ప్రయత్నిస్తున్నదని ఆరోపించింది.

రష్యా ప్రచార ధోరణిని నిరసించింది.

మాస్కోలోని చైనా రాయబారి కార్యాలయోద్యోగులు ముగ్గురితో సహా ఎదుగురిని రష్యా, దేశ బహిష్కారం చెయ్యడం అసమంజసము, అక్రమమూ అని చైనాపై బహిరంగంగా కొత్త "దాడులకు" దిగడమూనని చైనా తన ప్రకటనలో పేర్కొన్నది.

రెండు రాజ్యాల కమ్యూనిస్టు పార్టీలకు సమాన హోదాల కలదంటూ, సామ్యములు దీపం వెలిగించుకొనే హక్కు ఇవ్వక, ఇళ్ళకు తగులబెట్టే హక్కు తీసుకొనే ధోరణి ప్రబలితే మాత్రం ఐక్యత ఉండదని పొసగదని హెచ్చరించింది.

మాస్కోలో చైనా, రష్యా కమ్యూనిస్టు పార్టీల మధ్య జరుగుతున్న సంభాషణలు సత్వరితా లివ్వగలవని, చైనా, రష్యా ఐక్యత వర్ధిల్లగలదని ప్రపంచ కమ్యూనిస్టులు ఆత్రంగా ఆశిస్తున్నట్లు పేర్కొన్నది కూడా.

ఫిలిప్స్ ఫిలెట్టా డీలక్స్

ప్రత్యేక 'నోవోసోనిక్' లక్షణాలు

- వృత్తాకారపు డయల్ (300° ట్యూనింగ్ కోణంలో) స్టేషనులను సులభంగా గ్రహింపవచ్చు.
- హై ఎఫిషెన్సీ లౌడ్‌స్పీకర్ అదనపు స్పష్టత వాల్యూము కలిగిస్తుంది.
- లోలైన్ కాబినెట్ నాగరిక జీవితానికి అనుగుణ్యంగా ఉంటుంది.
- ఫ్రీక్వెన్సీ ఎరియల్ విశ్వంగా మీడియం వేవులను గ్రహింపజేస్తుంది.
- ప్రింటెడ్ వైరింగ్ ఎటువంటి ఒడుదుడుకులు లేని నిర్వహణ.

ENGINEERING EDUCATION

P. U. C. పరీక్ష లయినవారు లేదా తత్సమానులు, S. S. L. C., H. S. C. లో S. S. C. పరీక్ష లయినవారు లేదా తత్సమానులు A. M. I. E. (India) శిక్షణ పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సు B. E. కి సమానముగా ప్రభుత్వమువే గుర్తించబడినది. దరఖాస్తు ఫారమునకు రు. 1/- ఎం. ఒ. పంపండి. వివరాలు, అడ్రసు స్పష్టముగా ఇంగ్లీషులో వ్రాయండి.

Correspondent,
Sri Chamundeswary Engineering College,
Bellary (Regd. by the Govt.)

నూతన్ దేవానంద్

3 వ వారం

నవకేతన్స్ వారి

తేరెఘర్ కె సామ్‌నే

సంగీతం: S.D. బర్మన్ * * * దర్శకత్వం: విజయానంద్

విజయవాడ - శేష్‌మహాల్.... విశాఖపట్నం - సెలక్టు టాకీస్.

ముక్కుపచ్చలారని

మూడవ తరగతి విద్యార్థులను

మురిపించే ఇంగ్లీష్ రీడర్

శ్రీ గిరిజా ఇంగ్లీష్ రీడర్

రంగురంగుల బొమ్మలు, చిన్నచిన్న మాటలు

గబగబ నడిచే నడక ఇందలి ప్రత్యేకత

24 పుటలతో, 105 మాటలతో

ప్రభుత్వ ప్రణాళిక ననుసరించి కూర్పు చేయబడినది.

వెల రు. 0-45

శ్రీ గిరిజా పబ్లికేషన్సు,

మెయిన్ బజార్ : విజయవాడ-1.

ప్రభుత్వ ప్రచురణములు సప్లయిచేయు సంస్థ.

—SUVARNA

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిపై దుష్ప్రచారం

కూలంకషంగా పరిశీలించమని అధిష్ఠానవరాన్ని కోరినట్లు జైన్ వెల్లడి

లక్నో, జులై 10: ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల గురించి అధిష్ఠాన వర్గంలో కొందరికి తెలియజేసి, తమపైన జరుగుతున్న దుష్ప్రచారాన్ని కూలంకషంగా పరిశీలించవలెనని వారిని కోరినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజిత్ ప్రసాద్ జైన్ వెల్లడించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులలో ప్రతికూల వర్గంవారు అధ్యక్షుణ్ణి, కార్యవర్గాన్నీ అభిశంసించటానికి సంతకాలు సేకరిస్తున్నారన్న వార్తలను పురస్కరించుకొని శ్రీ జైన్ ఇంకా ఇట్లా అన్నారు, నామీద ఫిర్యాదులుంటే వాటి నన్నింటినీ అధిష్ఠాన వర్గం వారికి పంపవలసిందని ఈ 'వీర్రాగేడులను' కోరుతున్నాను. ఈ దుష్ప్రచారాన్ని వారు కూలంకషంగా పరిశీలించాలి. ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం జరపవలెనని దీనికు సంతకాలు సేకరించవలసిన అవసరం లేదు. వారి కోరికను తీర్చటానికి నేను నిశ్చయించాను. త్వరలోనే సమావేశపు తేదీలు ప్రకటిస్తాను.

ప్రదేశ్ కార్య వర్గ రెండు రోజుల సమావేశం నేడు ముగిసింది. నిన్నటి కంటే నేడు ప్రశాంత వాతావరణంలో చర్చలు జరిగినట్లు తెలిసింది. ప్రధాన కార్యదర్శి బనార్సీదాస్ అవిశ్వాసం వెల్లడిస్తూ ఆలగురాజ్ శాస్త్రితెచ్చిన తీర్మానాన్ని, తగిన కారణాలు తెలపలేదనే కారణంతో, త్రోసివేసినట్లు అధ్యక్షుడు అనంతరం చెప్పారు. ఆ తర్వాతనే ఆయనపైన పేర్కొన్న విషయాలు వివరించారు.

కర్నూలుజిల్లా మద్యనిషేధోద్యోగులసభ

హైదరాబాదు; జూలై 10: జూలై 14న కర్నూలుజిల్లా మద్యనిషేధోద్యోగుల సమావేశం జరుగుతున్నది. రాష్ట్ర మద్యనిషేధ మంత్రి శ్రీ ఎం. ఆర్. ఆప్పారావు ఈ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన విజయవాడకు బయలుదేరి వెడతారు. జూలై 16 న తిరిగి రాజధాని చేరుకుంటారు

షెడ్యూలుతెగల యోగక్షేమాలు

జిల్లాసంఘాల ఏర్పాటు: దేశీయాంగమంత్రి సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 9: షెడ్యూల్డు తెగల ఇబ్బందులు శ్రద్ధగా పరిశీలించడానికి జిల్లా సంఘాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సిఫార్సు చేశారు. సంఘాలలో సభ్యులుగా డిప్యూటీ కమీషనరు, పోలీసు సూపరింటెండెంటు, మరో అధికారి ఉండాలని సూచించారు.

జనాభాలో 66 2/3 శాతం షెడ్యూల్డు తెగలు నివసించే ప్రాంతాలలో 450 సకలార్థ సాధక బ్లాకులను ఏర్పాటు చేయడం విషయంలో పని ప్రారంభమయింది. ఇందుకు ప్రణాళికలో చేసిన మొత్తం కేటాయింపు రు. 16 కోట్లు. భూమి, అడవులు, షెడ్యూల్డు తెగల బుణభారం, విషయాలలో ఛేబర్ కమిషన్ చేసిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఈ తెగల జనాభా సుమారు 255 లక్షలు.

సమితినుంచి దక్షిణ ఆఫ్రికా, పోర్చుగల్ వెలి

సమితి భద్రతామండలి నిర్ణయించాలని ఛాంట్

జెనీవా, జులై 10: దక్షిణాఫ్రికా, పోర్చుగల్లులను సమితినుంచి వెలివేయాలంటే ముందు భద్రతామండలి ఆ నిర్ణయంచేయాలనీ, అటుపైన సర్వప్రతినిధిసభ కూడా దానిని ఆమోదించాలనీ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

అడిస్‌అబాబాలో ఆఫ్రికాదేశాల అధినాయకుల సమావేశం జరిగినప్పుడు తాము అక్కడికి వెళ్ళలేకపోయామనీ, ఆ కొరత తీర్చుకునేందుకు వచ్చే జనవరిలో ఆఫ్రికా వెళ్ళనున్నామనీ ఆయన అన్నారు

కాంగోలోని సమితిసేనలో విశేషభాగాన్ని ఈ సంవత్సరాంతంలోగా ఉపసంహరించివేస్తామని కూడా శ్రీ ఛాంట్ అన్నారు.

జలవిద్యుత్ శాఖల విభజన

మంచిదికాదని హఫీజ్‌వాదం

న్యూఢిల్లీ, జూలై 9: నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రిత్వ శాఖను విడగొట్టి ఆహార, వ్యవసాయ శాఖలు, గనులు, ఇంధనశాఖల మంత్రిత్వ శాఖలతో విలీనం చేస్తే దేశంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాలు ఒకదానికొకటి పొంతనలేకుండా జరుగుతాయని మాజీ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం నేడిక్కడ వెల్లడి చేశారు

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ఒకదానిపై మరొకటి ఆధారపడి వున్నాయని అని విడదీయరాని విషయాలని ఇంజనీరుకు ఈ రంగంలో సాధించిన అభివృద్ధిని నీటిబట్టాలంటే ఈ రెండిటినీ జతగా ఉంచటం అవసరమని వారన్నారు.

ఈ మంత్రిత్వశాఖను విడగొట్టి ఇతర మంత్రిత్వ శాఖలతో చేయవచ్చునని వార్తలపై వారీ విధంగా వ్యాఖ్యానించారు. మంత్రిత్వశాఖ సిబ్బంది, ఉన్నతోద్యోగులు వారికి వీడ్కోలిచ్చిన సందర్భంలో మాట్లాడుతూ వారీ వ్యాఖ్యానం చేశారు. గత 15 సంవత్సరాల ఈ శాఖా మంత్రిగా గడించిన అనుభవం ఆధారంగా తామీ మాటలు అంటున్నామని వారు చెప్పారు

శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 10: జూలై 15 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విమానంలో విశాఖపట్నం బయలుదేరి పోతున్నారు. అక్కడనుంచి ఆయన శ్రీకాకుళం చేరుకుంటారు.

శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి జిల్లా పరిషత్తు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత స్థానిక సభుత్వ బాలికహైస్కూలు భవనాలకు శంకుస్థాపన చేస్తారు.

జూలై 16 న పాతపట్నం, మడియపుట్టి, పెక్కులి మొదలైన ఊళ్ళు చూచుకొని ఆ సాయంత్రమే శ్రీకాకుళం తిరిగివస్తారు.

17 న శ్రీ సంజీవరెడ్డి హిమమండలం, గుట్టవిల్లి చూస్తారు. గుట్టవిల్లిలో హైస్కూలు భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆ తర్వాత పాలకొండ, కురుపాం, పార్వతీపురంలో పర్యటిస్తారు. పార్వతీపురంలో పంచాయతీసమితి సభ్యుల సభలో మాట్లాడతారు. ఆ రోజున బొబ్బిలి చేరుకుంటారు.

18 న తేదీన ముఖ్యమంత్రి విజయనగరం వచ్చి, అక్కడినుంచి విశాఖపట్నం చేరుకొని, తిరిగి విమానంలో హైదరాబాదుకు ఆ సాయంత్రానికల్లా చేరుకుంటారు.

అరరే! ఎంత అద్భుతమైనది...
ఈ అందమైన గొప్ప తిరుగుడు
అధునిక సౌకర్యాలతో నిండివుంది.
అనేక సంవత్సరాలుగా త్యాగరాయనగరలో
ఎదురుచూచే అధునిక థియేటరు

కృష్ణవేణి థియేటర్

అలంకరణలు, డిస్టెంపరులు ... శ్రీ సి. హాల్స్
అసిరీ కన్‌సర్టింగ్ ఆర్కిటెక్ట్స్ ... శ్రీ ఎం. జి. రామచంద్రన్
లో అలంకరణలు ... మె॥ కె. ఎస్. రావు & బ్రదర్స్, హైదరాబాదు
ప్రొజెక్టర్ ఇన్‌స్టలేషన్స్ ... మె॥ వెస్ట్రెక్స్ (ఇండియా) లి॥ మద్రాసు
వీర్‌కండిషనింగ్ ... మె॥ బియర్డ్‌షెల్ & కం॥ (ప్రై) లి॥ మద్రాసు
ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్... మె॥ టిరియంటలీ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్, మద్రాసు
శానిటరీ ఇన్‌స్టలేషన్స్ & మొసెయిక్ ఫ్లోరింగ్ ... శ్రీ సి. వి. కే. మూర్తి
ఇటుకల సప్లయి ... గోపాలకృష్ణ బ్రిక్ వర్క్స్
కలప సప్లయి ... తాంబరం టింబర్ డిపో
పెయింట్ల సప్లయి ... ఏషియన్ ఆయిల్ & పెయింట్స్ కం॥ (ప్రై) లి॥
నిర్మాణము
టి. రామచంద్ర రెడ్డి & సన్సు
ప్రొప్రయిటర్లు



భారత ప్రభుత్వ సమాచార శాఖా మాత్యులు గౌ॥ డాక్టర్ బి. గోపాలరెడ్డి 1963 జూలై 12 వ తేదీ శుక్రవారం సా॥ 6 గం॥లకు ప్రారంభించెదరు
శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించెదరు
శ్రీ బి. నాగిరెడ్డి, ప్రొజెక్టర్‌మీట నొక్కుదురు
జనాబ్ ఎస్. ఎమ్. ఎ. మజీద్ (మద్రాసు రాష్ట్ర) స్థానిక పరిపాలనా శాఖ మంత్రి) గారు కూడా హాజరగుదురు



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.